నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 4, జూన్ 2024 | 16 పేజీలు

## సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ దాడులు



డాక్యుమెంట్ రైటర్లను అదుపులోకి తీసుకున్న అధికారులు

ఫైళ్లను స్వాధీనం చేసుకుని విచారణ

9వ పేజీలో...



# నేడు తెరపడనున్న ఉత్కంఠ

- కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు
- గంటలోనే మొదటి రౌండ్ ఫలితం
- కౌంటింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు
- ఎల్రక్టానిక్ పరికరాలను అనుమతించరు
- భువనగిరి లోక్‌సభ పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మే 13న జరిగింది. 20 రోజులకు పైగా వివిధ పార్టీల అభ్యర్థులు, పార్టీల శ్రేణులు గెలుపు ఓటములపై లెక్కలేస్తున్నారు. తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తాము గెలుస్తామంటే తాము గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తూ పందాలు కూడా కాశారు. నేడు కౌంటింగ్ జరగనున్న ఉత్కంఠకు తెరపడనుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా యాదాద్రి భువనగిరి, నల్గొండ లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఒక్కొక్క లోక్‌సభ స్థానం పరిధిలో ఏడు సెగ్మెంట్లు ఉన్నాయి. నేడు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ఎప్రారంభించేందుకు జిల్లా కేంద్రంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ కౌంటింగ్‌కు సంబంధించి సిబ్బందిని నియమించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రతను ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ విధించారు. పాసులు లేకుండా ఎవరిని కూడా కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడం లేదు. ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకురాకుండా నిషేధించారు. మొబైల్ ఫోన్‌లను అనుమతించడం లేదు. కౌంటింగ్ ప్రారంభమైన గంటలోపు మొదటి రౌండ్ ఫలితం ప్రకటించనున్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కిస్తారు. ఆ తరువాత ఈవీఎంలను ఓపెన్ చేసి లెక్కించడం జరుగుతుంది.



16లో...




- డీజిల్ పోసేందుకే డబ్బులు లేక నిలుస్తున్న ట్రాక్టర్‌లు
- నిలిచిపోతున్న చెత్త సేకరణ
- అపరిశుభ్రంగా మారుతున్న పల్లెలు
- వేతనాల అందక అర్థాకలితో అలమటిస్తున్న కార్మికులు
- నెలల తరబడి ఆగిపోయిన అభివృద్ధి నిధులు
- బిల్లుల కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్న మాజీ సర్పంచ్‌లు

## నిధుల లేమితో నిర్వీర్యం అవుతున్న గ్రామపంచాయతీ సేవలు

గుండాల, ప్రభాతవార్త : నిధుల లేమితో గ్రామపంచాయతీల సేవలు నిర్వీర్యం అవుతున్నాయి. కనీసం చెత్త సేకరణ కోసం రవాణా చేసే ట్రాక్టర్‌లు సైతం నిదులు లేక అడుగులు వేయలేకపోతున్నాయి. ఫలితంగా ఎక్కడ చెత్తా అక్కడే పేరుకుపోతుంది. వర్షాలు ప్రారంభం అవుతుండడంతో మురికి కాలువలో ఎక్కడ చెత్తా అక్కడే నిలిచిపోతుండడంతో యాదాద్రి జిల్లా పరిధిలోని గ్రామాలు అపరిశుభ్రంగా మారుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. వీధులను శుభ్రం చేసే గ్రామపంచాయతీ కార్మికులు సైతం నెలలు తరబడి వేతనాలు చెల్లించకపోతుండడంతో అర్థాకలితో అలమటిస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు.

2వ పేజీలో...

## వానాకాలం సాగుకు సిద్ధం..

నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:
గత సంవత్సరం కురిసిన వర్షాలతో యాసంగిలో విస్తారంగా పంటలు సాగయ్యాయి. వరి కోతలు చేపట్టిన రైతులు ఎట్టకేలకు ధాన్యం విక్రయాలను పూర్తిచేశారు. పశుగ్రాసాన్ని సైతం రవాణా చేసి, నిల్వ చేసుకున్నారు. ఈ జూన్‌లో వానాకాలం సిజన్ సాగుకు సిద్ధమవుతున్నారు. నైరుతి రుతుపవనాల పలకరింపునకు ఎదురు చూస్తూనే పొలాలను శుభ్రపరుచుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. చిన్న కమతాలను పెద్దగా తీర్చిదిద్దుకోవడం, వ్యవసాయ క్షేత్రాల్లో పనికిరాని చెట్లను తొలగగించుకోవడం తదితర పనులు చేస్తున్నారు. కొన్నిచోట్ల నారుమడుల తయారీకి శ్రీకారం చుడుతున్నారు. ఈ మేరకు ఎరువులు, విత్తనాలను సమకూర్చుకుంటున్నారు. ఎప్పటిలాగే ఈ వానాకాలం సీజన్‌లో అన్నదాతలు వరిపంట సాగుకే మొగ్గ

వివరాలు 2లో..

- 11.47 లక్షల ఎకరాలలో వివిధ పంటలు
- 5 లక్షల 19 వేల ఎకరాలలో వరి
- రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు



## మిషన్ భగీరథ ట్యాంకులో మృతదేహం



- గత పది రోజుల నుండి ఆ నీరే తాగుతున్న ప్రజలు
- హిందూపూర్ వాటర్ ట్యాంక్‌లో ఘటన
- మున్సిపల్ సిబ్బందిపై స్థానికులు ఆగ్రహం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ చందన దీప్తి

2లో..

నల్లగొండ అర్బన్, జూన్ 3, ప్రభాతవార్త : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని తెలుస్తోంది. నాగార్జునసాగర్ ఉదంతం మరువకముందే నల్లగొండలో మరో ఘోరం చోటు చేసుకుంది. నల్లగొండ మున్సిపాలిటీలోని 12 వార్డు పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకులో అనుమానాస్పద స్థితఇలో మృతదేహం లభించడం స్థానికంగా కలకలం రేపింది. రెండు నెలల కిందట నాగార్జునసాగర్ నీటి ట్యాంకులో 30 కోతుల మృతదేహాలు ఉన్న సంఘటన కలకలం సృష్టించగా, తాజాగా సోమవారం నల్లగొండ పట్టణంలో పాతబస్తీలోని హిందూపూర్ మిషన్ భగీరథ ట్యాంక్‌లో మానవ మృతదేహం ఉంది. ఆ మృతదేహం పడిన నీటినే దాదాపుగా గత పది రోజుల ఆ మిషన్ భగీరథ ట్యాంకు నుండి సరఫరా అయ్యే మంచినీటిని ఆయా వార్డుల ప్రజలు తాగుతున్నారు.

# మిషన్ భగీరథ ట్యాంకులో మృతదేహం





మొదటి పేజీ తరువాయి

పాత బస్తీ 28వ వార్డు హనుమాన్ నగర్‌కు చెందిన మతిస్థిమితం లేని ఆవుల వంశీ కృష్ణ యాదవ్ (27) మే 24వ తేదీ నుండి కనిపించడం లేదని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల్లో భాగంగా సోమవారం హిందూపూర్‌లోని మంచినీటి వాటర్ ట్యాంకుని పరిశీలించగా ట్యాంక్ లోపల ఆవుల వంశీ మృతదేహం లభ్యమైంది. మృతదేహం శిదిలావస్థకు చేరింది. తప్పిపోయిన రోజే వాటర్ ట్యాంకులో పడి మృతి చెందాడని పోలీసులు కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. గత పది రోజుల నుండి ఈ ట్యాంక్ నుండి వచ్చే మంచినీటినే ఆయా కాలనీవాసులు తాగుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వాటర్ ట్యాంక్‌పై కనీస రక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి సంఘటన జరిగిందని పలువురు కాలనీవాసులు భావిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ట్యాంక్‌పై మూతను ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

ట్యాంకులో నుంచి మృతదేహాన్ని పోలీసులు, మున్సిపాలిటీ సిబ్బంది వెలికితీశారు. పది రోజులుగా మృతదేహం ఉన్న నీళ్ల తాగామని గుర్తు చేసుకుని కాలనీవాసులు వాంతులు చేసుకుంటున్నారు. తమ ఆరోగ్య పరిస్థితి ఏమిటోనని ఆందోళన చెందుతున్నారు. కొందరు స్థానికులు వైద్య పరీక్షల కోసం ఆస్పత్రులకు బారులు తీరుతున్నారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




### నల్లగొండ పాతబస్తీలోని వాటర్ ట్యాంక్‌లో మనిషి శవం గుర్తించిన సంఘటనపై అధికారిక ప్రకటన

పట్టణంలోని పాతబస్తీ హిందూపూర్ మిషన్ భగీరథ ట్యాంక్‌లో సోమవారం నల్లగొండ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వాటర్ లైన్‌మెన్ల నల్లగొండ మున్సిపాలిటీ పాత బస్తీ పరిధిలోని 12వ వార్డులో ఉన్న వాటర్ ట్యాంక్ పరిశుభ్రం కోసం తనిఖీ చేయగా మృతదేహాన్ని గుర్తించారు. ఈ శవం నల్లగొండ పాత బస్తీ 28వ వార్డుకు చెందిన ఆవుల వంశీకృష్ణ యాదవ్ (27)గా గుర్తించారు. మున్సిపల్ సిబ్బంది మే 30, జూన్ 1న వాటర్ ట్యాంక్‌ను తనిఖీ చేసి నీటిని విడుదల చేశారు. అప్పుడు వాటర్ ట్యాంకులో ఎలాంటి శవం లేదు వాటర్ ట్యాంక్‌ను ప్రతి 2,3 రోజులకు ఒకసారి ఎప్పటికప్పుడు శుభ్రపరచడం జరుగుతున్నది అంతేకాక నిబంధనల ప్రకారం ప్రతి 3 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకును బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయడం జరుగుతున్నది. ప్రాథమిక వైద్య విచారణలో చనిపోయిన ఆవుల వంశీకృష్ణ యాద్ 2-3 రోజులదిగా గుర్తించారు. పూర్తి పోస్ట్ మార్టం కొనసాగుతున్నది. మృతదేహంపై అక్కడక్కడ వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి, మే నెల 24 నఉండి కనిపించడం లేదని తెలిసింది. ఈ కేసును పోలీసులు హత్య, ఆత్మహత్య వంటి వివిధ కోణాలలో పరిశీలిస్తున్నారు. వాటర్ ట్యాంకులో శవం లభ్యమైన సంఘటనపై నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నల్లగొండ పాతబస్తీలోని వాటర్ ట్యాంకు ద్వారా తాగునీరు సరఫరా అవుతున్న ఇండ్లలో ద్వారా ఇప్పటివరకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కాలేదని తెలియజేశారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సంఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# వానాకాలం సాగుకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి

ఈ సీజన్‌లో జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువు విత్తనాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ సీజన్‌లో జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువు విత్తనాలకు భారీగా డిమాండ్ ఏర్పడింది. రాయితీపై తీసుకొచ్చిన జీలుగ విత్తనాలను కమతాల్లో చల్లుకుంటున్నారు. సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నారు. మరోవైపు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు విత్తన విక్రయ దుకాణాల్లో పోలీసులు, వ్యవసాయశాఖ అదికారులు కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

### 11.47 లక్షల ఎకరాలలో వివిధ పంటలు

### 5 లక్షల 19 వేల ఎకరాల్లో వరి...

జిల్లాలో కొంత ప్రాంతం సాగునీటి ప్రాజెక్టుల కింద, కొంత మెట్ట ప్రాంతాల్లో వ్యవసాయానాకి బోరుబావులు, బావులు ప్రధాన ఆధారంగా నిలుస్తున్నాయి. గత ఏడాది మోస్తారుగా కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు కొంత జలకళను సంతరించుకోవోగా భూగర్భజల అడుగంటాయి. యాసంగిలో కొన్ని చోట్ల సాగునీటి కొరతతో వరిపంట ఎండిపోయింది. ఈ నేపథ్యంలో భారీ వర్షాల పైనే అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు. కాగా ఈ ఏడాది వానాకాలం సీజన్ పంటల సాగు ప్రణాళికను అధికారులు రూపొందించారు. నల్లగొండ జిల్లాలో 11.47 లక్షల ఎకరాలలో వివిధ పంటలనుసాగు చేసేందుకు వ్యవసాయ అధికారులు ప్రణాళికను రూపొందించారు. ప్రధానంగా 5 లక్షల 19 వేల ఎకరాల్లో పెసర, 1,145 ఎకరాలలో వేరుశనగ 4,710 ఎకరాల్లో కంది పంటలు సాగవుతాయని అంచనా వేశారు. 1,04,294 క్వింటాళ్ల పిల్లి పెసర, 2448 క్వింటాళ్ల జనుములు, 6723 క్వింటాళ్ల జీలుగ, 15 లక్షల ప్యాకెట్ల పత్తి విత్తనాలు అవసరమవుతాయని గుర్తించారు. అందుకు సరిపడా 3 లక్షల పత్తి ప్యాకెట్లు వ్యాపారుల వద్ద సిద్ధంగా ఉన్నాయి. ఎరువులను 49.167 మెట్రిక్ టన్నుల ఎంఓపి, 26,351 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 844 మెట్రిక్ టన్నుల ఎస్‌ఎస్‌పి ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే 8,127 మెట్రిక్ టన్నుల యూరియా, 1240 మెట్రిక్ టన్నుల డిఏపి, 874 మెట్రిక్ టన్నుల ఎంఓపి, 6876 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 725 మెట్రిక్ టన్నుల ఎస్‌ఎస్‌పి ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

### 60 మిల్లీమీటర్ల వర్షం కురిసిన తర్వాతే విత్తుకోవాలి..

### శ్రవణ్ కుమార్ జిల్లా వ్యవసాయ అధికారి...

ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. అవసరం మేరకు విత్తనాలను దిగుమతి చేస్తాం. ఎరువుల అవసరం ఏ మేరకు ఉంటుందో నివేదికలు పంపాం. ఎక్కడా విత్తనాలు, ఎరువుల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే గ్రామాల్లో రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా తతీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాం. జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు సరఫరా చేశాం. 60 మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైనప్పుడు మాత్రమే పత్తి విత్తనాలను విత్తుకోవాలి. తొందరపడి వేస్తే మొలక శాతం తగ్గుతుంది. రైతులపై అదనపు భారం పడుతుంది.

# నిధుల లేమితో నిర్వీర్యం అవుతున్న పంచాయతి సేవలు

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా గత సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి నేటి వరకు గ్రామపంచాయతీ ఖజానాలను స్టేట్ కార్పొరేషన్‌నిధులు జమకు నోచుకోకపోతుండడంతో చేసిన అభివృద్ధి పనులకు తాము ఎక్కడి నుంచి బిల్లులు పొందాలో తెలియక జిల్లా పరిధిలోని పలు గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు ఆత్మహత్యనే శరణ్యం అంటూ పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు ప్రభాతవార్తతో తమ గోడను వెళ్లబోసుకున్నారు. దొరికిన చోటెల్లా పుస్తెపోగులను తాకట్టు పెట్టి గ్రామాల్లో ప్రజల మౌళిక సదుపాయాల కల్పన నిమత్తం మురుగుకాలువలు, సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు డంపింగ్‌యార్డులు, క్రీడాప్రాంగణాలను నిర్మించిన నయా పైసా బిల్లులు రాక నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ గత 5 మాసాలుగా చెప్పులు అరిగేలా తిరుగుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 421 గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌ల పదవి కాలం దిగిపోయిన నాటి నుంచి ప్రభుత్వం నుంచి నయాపైసా అభివృద్ధి నిధులు విడుదల కాకపోతుండడంతో కనీసం చెత్త సేకరణ చేసే ట్రాక్టర్‌లకు డీజిల్ పోయలేక ఒకవైపు, చెత్త సేకరణ చేసిన గ్రామపంచాయత కార్మికులకు వేతనాలు చెల్లించలేక నిత్యం సమస్యల సుడిగుండాల నడుమ గ్రామపంచాయతీల కార్యదర్శులు విధులు నిర్వహించాల్సిన దుస్థితి పల్లెల్లో నెలకొన్నాయి. గత ప్రభుత్వం జిల్లా పరిధిలోని గ్రామపంచాయతీలకు ప్రతి నెల రూ.10కోట్ల నిధులను గ్రామపంచాయతీల అభివృద్ధి పనుల నిమిత్తం విడుదల చేసింది. ఇలా 50 నెలల పాటు నిదుల కొరత లేకుండా గ్రామపంచాయతీల ఖజానాను జమ చేస్తూ అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాసుల వర్షం కురిపించింది. దీనికితోడు 15వ ఆర్థిక సంఘం నిధులు తోడు అవ్వడంతో గ్రామపంచాయతీ సర్పంచ్‌లు పోటీ పడి అభివృద్ధి పనులను ముందుకు సాగించారు. ఫిబ్రవరి 01 నుంచి గ్రామపంచాయతీలకు నిధులు నిలిచిపోవడంతో పరిపాలన వ్యవస్థ నిర్వహించడానికి అట్టి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు సైతం గ్రామాల వైపు కన్నెత్తి చూసే సాహసం చేయలేకపోతున్నారు. మూడు అడుగులు ముందుకు, ఆరు అడుగులు వెనకకు అన్న చందంగా గ్రామపంచాయతీ పరిపాలన కొనసాగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం మేల్కొని గత సంవత్సర కాలంగా నిలిచిపోయిన స్టేట్ ఫైనాన్స్ నిధులను సకాలంలో విడుదల చేసి పుస్తెపోగులను తాకట్టు పెట్టి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బిల్లులను సకాలంలో చెల్లించి రాబోయే వర్షాకాలంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీలకు రావాల్సిన గ్రాంట్‌లను విడుదల చేసి వేతనాలు అందక అర్ధాకలితో అలమటిస్తున్న గ్రామపంచాయతీలకు కార్మికుల కడుపులు నిండేలా నెలవారీ వేతనాలను సకాలంలో చెల్లించేలా స్పష్టమైన మార్గదర్శకాలను ఏ మేరకు జారీ చేస్తారోనని గ్రామాల ప్రజలు వేచిచూస్తున్నారు.





కౌంటింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల దూరంలో ఉండాలని ఆంక్షలు విధించారు. వైన్ షాపులు మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం ఉదయం 6 గంటల వరకు మూసి ఉంటాయి. 24 గంటల పాటు మద్యం దుకాణాలను తెరవద్దని ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద బాణాసంచా కాల్చవద్దని ఆదేశించారు. ర్యాలీలు నిర్వహించవద్దు. నల్లగొండలోని కౌంటింగ్ కేంద్రాన్ని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్యరావు సూర్య వంశీ తనిఖీ చేశారు. ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు పరిశీలకులు ఉపేంద్ర కుమార్‌తో కలిసి ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించి వివరాలను రౌండ్ పూర్తిగాగానే తెలియపరిచేలా ఏర్పాటు చేయాలన్నారు.

# కౌండిన్య గౌడ సంఘం కోదాడ పట్టణ అధ్యక్షుడి నియామకం

**కోదాడ/అనంతగిరి, ప్రభాతవార్త:** పట్టణ ఐఎన్‌టియుసి మాజీ అధ్యక్షుడు గాలి శ్రీనివాస్ గౌడ్‌ను కౌండిన్య గౌడ్ సంఘం కోదాడ పట్టణ అధ్యక్షుడిగా కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది కేవెల్ఎన్ ప్రసాద్ తన నివాసంలో సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవెల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, గౌడ సంఘీయులకు సహాయ అందించడంలో ముందుండాలని కోరారు. రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు ఎన్.ఉత్తమ్ పద్మావతి సహాయ సహకారాలతో అన్ని రకాలుగా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గాలి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తనను నియమించిన కేవెల్ఎన్ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపి సంఘ అభివృద్ధికి శాయ శక్తుల పని చేస్తానని, కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నూతన అధ్యక్షుడిని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ ప్రతినిధులు పుట్టా వెంకటేషన, కారింగుల అరవింద్, గుండగోని పాపారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు కేవెల్ఎన్ ప్రసాద్‌ని ఘనంగా సన్మానించారు.






# నిర్దేశించిన ఎకరాలకు నీరు అందేలా చూడాలి

**నడిగూడెం,జూన్03,ప్రభాతవార్త :** మండలంలో ఎత్తిపోతల పథకాల కింద నిర్దేశించిన ఎకరాలకు నీరు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారవ్వడంతో వందల ఎకరాలు బీడులుగా ఉంటున్నాయి. పథకాల పైపులైన్లు దెబ్బ తినడంతో మేజర్, మైనర్ కాలువల్లో పూడిక పేరుకు పోయి కంపచెట్లు పెరిగి అధ్వానంగా తయారయ్యాయి. విద్యుత్ మోటార్లు కూడా సక్రమంగా పనిచేయకపోవడంతో ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. మండలంలో ఎల్34, 35, 36, ఆర్10 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. వీటి కింద వేల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా కేవలం 30 నుంచి 40 శాతం మాత్రమే ఎకరాలకు నీరు అందడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. లక్షల రూపాయలు వెచ్చించి ఎత్తిపోతల పథకాలను నిర్మించినప్పటికి ప్రయోజనం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక పర్యవేక్షణ కొరవడడం ఎత్తిపోతలను ప్రభుత్వం నిర్వహించకపోవడం తదితర కారణాలతో మండలంలోని వివిధ గ్రామాల్లో వందలాది ఎకరాలు బీడులుగా ఉంటు న్నాయి. సిరిపురం, త్రిపురవరం, శ్రీరంగాపురం, కాగిత రామచంద్రాపురం, నారాయణపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, కరివిరాల, చెన్నకేశవాపురం, తదితర గ్రామాల్లోని వ్యవసాయ భూములకు ఎత్తిపోతల ద్వారా పూర్తి స్థాయిలో నీరు అందడం లేదు. పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని మైనర్, మేజర్ కాలువలకు మరమ్మత్తులు జరిపించి నిర్దేశించిన ఎకరాలకు నీరు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**నడిగూడెం,జూన్03,ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రమైన నడిగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ రోగులకు అందుతున్న వసతి, సదుపాయాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వైద్యశాలల సమస్యలపై బీఆర్ఎస్ పోరాడుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వైద్యసదుపాయాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బొల్లం శ్రీనివాస్, రవి, ప్రవీన్, రఫీ, లింగయ్య, వెంకన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**కోదాడ ప్రభాతవార్త:**



రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే సదరు దుకాణాలపై యజ మానులపై కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని గుడిబండ రోడ్డులో గల పలు ఎరువులు విత్తనాల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నకిలీ విత్తనాలను విక్రయించవద్దని, ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విత్తనాలను విక్రయించాలని, విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లులు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ నిబంధనలను ఎవరు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలలో ఆయన వెంట సాంకేతిక వ్యవసాయ అధికారులు రాజు దేవప్రసాదులు ఉన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**మునగాల ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెంలో ఇటీవల మృతి చెందిన చిట్యాల గోపయ్య కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయం బీఆర్ఎస్ నాయకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోపయ్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కార్యకర్తను ఆదుకోవడంలో పార్టీ ముందంజలో ఉంటుందన్నారు. గోపయ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోవింద రెడ్డి, సత్యనారాయణ, శివ, లచ్చిరెడ్డి, నాగిరెడ్డి, పంబిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 46.02 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదు

**నడిగూడెం,జూన్03,ప్రభాతవార్త :** మండలంలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. రోహిణికార్తెలో తీవ్ర ఎండలు ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు వర్షం రాకతో ఉపశమనం పొందారు. 46.2 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదు అయిందని అధికారులు పేర్కొన్నారు. వానాకాలం దుక్కులు దున్నేందుకు కురిసిన వర్షం ఎంతగానో దోహదపడుతుందని రైతులు పేర్కొంటున్నారు. వర్షంతో వీధులన్నీ జలమయం అయ్యాయి. జీలుగు విత్తనాలు చల్లేందుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. ఈ రెండు, మూడు రోజులు వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ పేర్కొనడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మన ఊరు మన అంగన్వాడీ

**మునగాల ప్రభాతవార్త:**




మన ఊరు మన అంగన్వాడీలో భాగంగా మండల కేంద్రంలో 4వ అంగన్వాడీ సెంటర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ జి.సంధ్యారాణి గ్రామాల్లోని 3-5 సంవత్సరాల్లోపు చిన్నపిల్లలను అంగన్వాడీలో చేర్చే విధంగా ప్రచారం నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి అంగన్వాడీ నుండి చిన్నపిల్లల పౌష్టికత్వానికి దోహదపడే ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. తల్లి ఒడి నుండి అంగన్వాడీ బడికి రావాలని సూచించారు. కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిన్నపిల్లలకు కథలు ఉచిత తెలుగు ఆంగ్ల బోధన పుస్తక పంపిణీ తదితర అంశాలపై ప్రజలను చైతన్యవంతం చేశారు. అంగన్వాడీ అడ్మిషన్ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా రేష్మ పాల్గొన్నారు.

# సంబరాల కోసం ప్రధాన పార్టీల ఉత్సాహం

**పరకాల-ప్రభాతవార్త:** పరకాలలో త్రిముఖ పోటీ జరిగిన నేపథ్యంలో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో సంబరాలు నిర్వహించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నాయి.మంగళవారం ఓట్ల లెక్కింపు చేపట్టనుండడంతో పాటు లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై అభ్యర్థులు,పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.అన్ని పార్టీల అభ్యర్థులు, నాయకులు లోపల గుబులుతో పైన ధీమా ప్రదర్శిస్తున్నారు.ఎమ్మెల్యే ఎన్నికల ఫలితాలతో ఆయా పార్టీల తమ ఉనికిని ప్రతిష్టాపించుకోవాలనే లక్ష్యంతో లోక్ సభ ఎన్నికల్లో పావులు కదినట్లు బహిరంగ రహస్యం.విజయాలు,పరాజితులు తమ శక్తి యుక్తులా ప్రచారం చేసి తమ పార్టీ అభ్యర్థి విజయానికి పాటుపడ్డారు.మండుటెండలో సైతం ప్రచారం నిర్వహించి దిగువ శ్రేణి నాయకులు తమ ఉనికి ప్రతిష్టాపించుకున్నారు.ఎందుకంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో తమ అభ్యర్థిత్వాలను ఖరారు చేసుకోవాలనే ధ్యేయంతో వారు తమకు మించిన కష్టాలను ఎదుర్కోవడం గమనార్హం.

# ప్రైవేటు విద్యాసంస్థల్లోయూనిఫాం, పుస్తకాల అమ్మకాలను నిలిపివేయాలి

**నడిగూడెం,జూన్03,ప్రభాతవార్త :** ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో యూనిఫాం, పుస్తకాలు, షూ అమ్మకాలను నిలిపివేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. హైదరాబాద్ జిల్లా డీఈవో ఇచ్చిన సర్క్యులర్‌ను సూర్యాపేట జిల్లాలో అధికారులు అమలు చేయాలని అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నారు. విద్యార్థుల నుంచి ఎక్కువ మొత్తంలో యూనిఫాం, షూ, పుస్తకాలకు పైసలను వసూలు చేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అధిక ఫీజు దోపిడికి అరికట్టాలని కోరుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పాఠ్య పుస్తకాలు అమ్మడం నేరమని ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

# పోలీస్ శిక్షణ కేంద్రంలో కంటి వైద్య శిబిరం

**వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:** ప్రముఖ కంటి వైద్య ఆసుపత్రి శరత్ మాక్స్ విజన్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో సిటీపోలీస్ శిక్షణ కళాశాల వరంగల్(మడికొండ) నందు ఇండోర్, అవుట్డోర్ శిక్షకులుగా పని చేస్తున్నటువంటి సిబ్బందికి సోమవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ రాగ్యా నాయక్, అడిషనల్ డిసిపి, అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రమణ బాబు, ఇండోర్, ఔట్డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులతోనే పేదలకు న్యాయం





కామ్రేడ్ అనంతరామశర్మ సంస్మరణసభలో మల్లారెడ్డి

*కట్టంగూర్, జూన్ 3,ప్రభాతవార్త*

నిజాయితీ,నిబద్ధత,బాధ్యత,అంకితభావంతో పనిచేసిన త్యాగమూర్తి పెన్నా అనంతరామశర్మ అని సిపిఎం సీనియర్ నాయకులు, ఆల్ ఇండియా కిసాన్ సంఘం ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి పేర్కొన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు పెన్నా అనంతరామశర్మ సంస్మరణ సభ మండలంలోని పిట్టంపల్లిలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీతోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని, నమ్మి చిన్ననాటి నుండి చివరిశ్వాస వరకు నిజాయితీతో పని చేశానని కొనియాడారు. నాడు అనేక నిర్బంధాల నడుమ పేద ప్రజల కొరకు అనేక పోరాటాలు చేశారని దోపిడి అసమానతలు లేని సమాజం కమ్యూనిస్టు తోనే సాధ్యమని ఆయన బలంగా నమ్మేవారన్నారు. నేడు మతోన్మాద శక్తులైన బిజెపి పార్టీపై పోరాడేందుకు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు.పేదలకు మేలు చేకూర్చే అనేక చట్టాలు కమ్యూనిస్టుల పోరాటాలతోనే రూపుదిద్దుకున్నాయన్నారు. దేశవ్యాప్తంగా అనేక సాయిధ పోరాటాలను చేసిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ అనంతరామశర్మతో తనకు 40 ఏళ్ల అనుబంధం ఉందని, ఎన్నో విలువైన సూచనలు సలహాలు ఇచ్చేవారని ఈ ప్రాంతంలో నాడు జరిగిన అనేక పోరాటాలకు ఆయన మార్గ నిర్దేశం చేసే వారిని పేర్కొన్నారు. ఎంతోమంది నాయకులకు స్ఫూర్తిదాయకుడయ్యాడని, ఆదర్శ వంతమైన రాజకీయాలకు మారుపేరుగా నిలిచాడన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టులు బలంగా కొట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా అండగా నిలబడేది కమ్యూనిస్టులేనన్నారు. పేద ప్రజల పక్షాన నిర్వహించే పోరాటాల ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అందుతుందన్నారు. సిపిఎం మాజీ శాసనసభ పక్ష నేత జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ జీవితమంతా త్యాగాలను చేస్తూ పేదల కొరకు అనేక పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ బలపడాలని కమ్యూనిస్టు ఉద్యమం బలపడడం ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని నమ్మిన వ్యక్తి అనంతరామ శర్మని ఉమ్మడి జిల్లాలో జరిగిన అనేక వామపక్ష ఉద్యమాలకు ఆయన సలహాలు సూచనలు చేసేవారని తాము పోరాటాలు చేసే సమయంలో ఎదురయ్యే సమస్యలకు చక్కని పరిష్కారాలు చూపే వారని చెప్పారు. ఆయన మృతి పార్టీకి ,ప్రజలకు తీరని లోటన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నాయకులు నారి ఐలయ్య, డబ్బికారి మల్లేష్, కందాల ప్రమీల, బండ శ్రీశైలం,దండంపల్లి సత్తయ్య, పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు ఎన్నా నర్సిరెడ్డి, చిలుమల రామస్వామి,కట్ట బక్కయ్య, గోలి స్వామి, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చేగోని సాయిలు, మాజీ సర్పంచ్ పనస సైదులు, ఉపసర్పంచ్ గండమల్ల సుమలత,అనంతరామ శర్మ కుమారులు రవికాంత్‌శర్మ,యాదగిరిశర్మ,సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడాకారులకు క్రికెట్ కిట్ల పంపిణీ

*డిండి, జూన్ 3,ప్రభాతవార్త*



యన్‌యస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం ప్రతాప్ నగర్, జెత్య తండా గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పున్న దినేష్ మాట్లాడుతూ యన్‌యస్‌యుఐ విద్యార్థి సంస్థ ఎల్లవేళలా విద్యార్థులకు, యువతకు అందుబాటులో ఉంటుందని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని కోరారు. ఈకార్య క్రమంలో ప్రతాప్‌నగర్ సర్పంచి జర్పుల లక్ష్మితిరుపతినాయక్, జేత్యాతండా సర్పంచి రామావత్ కేళి, కిషన్,ఉపసర్పంచ్ వడ్త్య రవి, సేవ్య,గోప్య,మండల సోషల్ మీడియా అద్యక్షులు గణేష్ రాథోడ్, యన్‌యస్‌యుఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్‌కుమార్, యన్‌యస్‌యుఐ డిండి పట్టణ అధ్యక్షులు అజయ్, రాజు, అమృతి, సైదులు, మర్యాద మధుసూదన్‌రెడ్డి, లోక్య,మల్లేష్, , అనిల్, చందు, హన్మంతు, మధు, గణేష్, సత్యం, పండు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం మోతీరామ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గూగుల్ గుట్ట తండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన ధరావత్ చందు నాయక్ తన రెండు జెర్సీ ఆవులను తన వ్యవసాయ బావి వద్ద ఆదివారం రాత్రి కట్టేసి ఇంటికి వచ్చారు. సోమవారం ఉదయం వెళ్లి చూసేసరికి రాత్రి పిడుగుపాటుకు రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. రెండు ఆవులు మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా ఏడ్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన చందుకు రూ.2లోల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్ కోరారు.

## సివిల్ ఆసుపత్రిని సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ

*చిట్యాల, జూన్ 3, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిని డిఎం అండ్ హెచ్ఓ మధు సూదన్ సోమవారం సంద ర్శించారు. జనరల్ వార్డు లోకి వెళ్ళి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఒపి రిజిస్టర్ ను పరిశీలించి రోగుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అయితే ఇది ఇలా ఉండగా 108 వాహనాలు రోగులను ప్రభుత్వ ఆసుపత్రిలోకి తరలించ కుండా ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తున్నారను ఆరోపణల నేపథ్యంలో డిఎం అండ్ హెచ్ఓ మధుసూదన్ ఆస్పత్రికి వచ్చినట్లు సమాచారం. ఆయన వెంట వైద్యురాలు అఖిల ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## చల్లూరులో జర్నలిస్టు రాములు స్మారక స్థూపం వద్ద కొవ్వొత్తులతో ఘన నివాళి

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం కల్లూరు గ్రామంలో జర్నలిస్టు రాములు స్మరక స్తూపం వద్ద ఆదివారం రాత్రి పువ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాటూరి రాజయ్య, గ్రామ పెద్దలు, యువకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోషం చూపిన రోహిణి కార్తే !

*పరకాల-ప్రభాతవార్త:*

రోహిణి కార్తె తప్పుతే వర్షాకాలం ప్రారంభంలోనే తన రోషాన్ని చూపించింది.గాలి దుమారం,ఉరుములు మెరుపులతో సుమారు గంటపాటు వర్షించింది.దాంతో 45డిగ్రీల ఉష్ణోగ్రత స్థాయి చల్లబడింది.రోహిణి కార్తెలో పడితే వర్షాలు..లేదా రోళ్ళు సైతం పగులుతాయనే సామెత జన ప్రాచుర్యం. అలాంటిది రోహిణి కార్తె ప్రారంభమైన తర్వాత మొదటిసారిగా కురిసిన వర్షంతో వాతావరణం కాస్తంత చల్లబడడంతో జనాలకు పేర్కొన్న ట్లయింది.ఈ కార్తెలో మిగతా రోజులు అంతా వర్షాలు కురిస్తే భూమ్మీద ఉన్న జీవరాశులకు ఎంతో ఉపశమనం ఉంటుందని ఆశిస్తున్నారు.త్వరలోనే నైరుతి రుతుపవనాలు రానున్నాయని వాతావరణ శాఖ ప్రకటిస్తున్నాడంతో ఇటుపక్క జనం,అటుపక్క రైతులు సంబరపడిపోతున్నారు.ఆదివారం రాత్రి కురిసిన వర్షంతో విత్తనాల కొనుగోలులలో రైతాంగం అప్రమత్తమై విత్తనాల దుకా ణాలకు బారులు దీరడం గమనార్హం.వాతావరణ శాఖ కూడా ఏడాది వర్షాకాలంలో సరిపడా వర్షాలు కురుస్తాయని సూచించడంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.రోహిణి కార్తె మొత్తంగా వర్షాలు కురిస్తే వాతా వరణం చల్లబడి ప్రశాంతత ఏర్పడుతుందని జనం కోరుకుంటున్నారు.

## ఆలయ సిబ్బందికి దుస్తుల పంపిణీ

*కట్టంగూర్, జూన్ 3,ప్రభాతవార్త*



మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీసాయిమణికంఠ ఆలయంలో 14వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని ఆలయంలో పనిచేసే సిబ్బందికి ఆలయ కమిటీ వారు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి జెల్లా అంజమ్మముత్తిలింగయ్య మాట్లాడుతూ ఏడాది పొడవునా ఆలయంలో పరిశుభ్రతతోపాటు, రక్షణగా ఉంటున్న సిబ్బందిని సత్కరించుకోవడం ధర్మమన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి డాక్టర్ కొటారు సత్య నారాయణశర్మ, శ్రీఉమానాగలింగేశ్వరస్వామి ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్‌శర్మ,పూలగురుస్వామి వంగూరి లక్ష్మయ్య, ఆలయ కమిటీ చైర్మన్ పోగుల నర్సింహ, గుడిపాటి శివప్రసాద్, రాపోలు వెంకటేశ్వర్లు, కడవేరు మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

*దుగ్గొండి, జూన్ 3, ప్రభాతవార్త*

మానవ మనుగడ కోసం మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించు కోవాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో సోమవారం వననర్స రీలను పరిశీలించారు. రాభోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలను అందేవిధంగా చేయాలన్నారు. వన సేవకులు, వన నర్సరీలను బాగా చూసుకోవాలన్నారు. ఎన్నిరకాల మొక్కలను పెంచుతున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వంద శాతం ఇంటి నల్లా పన్నులు వసూలు అయ్యే విధంగా సిబ్బంది చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, టీఏ సమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ జయ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# ప్రభుత్వం కులగణన చేస్తుందని బిసిలకు విశ్వాసం

...రాష్ట్రంలో ప్రత్యేక కుల గణన కమీషన్ ఏర్పాటు చేయాలి
..జాజుల శ్రీనివాస్‌గౌడ్

మునుగోడు,3జూన్,(ప్రభాతవార్త): కుల గణన విషయంలో కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన హామీని ఖచ్చితంగా నెరవేరుస్తారని విశ్వసిస్తున్నామని,రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బిసి రిజర్వేషన్లు పెంచిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతారని నమ్ముతున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.సోమవారం మునుగోడు మండలంలోని పలివెల గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యేక కుల గణన కమీషన్ ఏర్పాటు చేసి కుల గణన చేయాలని ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. గతంలో కెసిఆర్ చేసిన పొరపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయరని తాము నమ్ముతున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు.సమగ్ర కుల గణన చేపట్టి బిసి రిజర్వేషన్లు పెంచిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. కుల గణన విషయంపై కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో కలిసి సిఎంను, మంత్రి ప్రభాకర్‌ను కలవనున్నట్లు ఆయన



తెలిపారు.జనాభా దామాషా ప్రకారం 50 శాతం కోటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.బిసిలకు అన్ని రంగాలలో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలని ఇందుకు బిసిలంతా సంఘటితంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిసి సర్పంచుల ఫోరం రాష్ట్ర నాయకులు జనగాం రవీందర్ గౌడ్,బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్,రాష్ట్ర కార్యదర్శి బూడిద మల్లికార్జునయాదవ్, జిల్లా నాయకులు ఈదులకంటి కైలాస్,గణం నరసింహ, వీరమల్ల కార్తీక్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన బిజెపి నాయకుడికి ఆర్థిక సహాయం

చండూరు,3జూన్,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు,మండల హనుమాన్ సేవాసమితి అధ్యక్షులు ,గతంలో వివిధ పార్టీ బాధ్యతలు నిర్వర్తించిన చిలుకూరి పరమేష్‌బాబు ఆకస్మికంగా మృతి చెందడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.పరమేష్‌బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి 70వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పరమేష్‌బాబు కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, ఒబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, మున్సిపల్ ,మండల అధ్యక్షులు పందుల సత్యంగౌడ్, ముదిగొండ ఆంజనేయులు, సీనియర్ నాయకులు తడకమళ్ళ శ్రీధర్, భూతరాజు శ్రీహరి, కోమటి ఓంకారం, సముద్రాల వెంకటేశ్వర్లు, బోడ ఆంజనేయులు, దుస్స గణేష్, ఇరిగి ఆంజనేయులు, కటకం నరేష్, చెనగాని శేఖర్,రావిరాల ఓంకారం,భూతరాజు స్వామి, శివర్ల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ దేవరకొండ నూతన కమిటీ ఎన్నిక

దేవరకొండ, జూన్ 03, (ప్రభాతవార్త): లయన్స్ క్లబ్ దేవరకొండ నూతన కమిటీని పట్టణ కేంద్రంలో సోమవారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షులుగా పట్టణానికి చెందిన వస్కుల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సముద్రాల ప్రభాకర్, కోశాధికారిగా చిలుకూరి నిరంజన్ ఎన్నికైనట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సత్యనారాయణ పిపిపల్లి మండలం పుట్టంగండి ఏడిఏగా పనిచేస్తూ లయన్స్‌క్లబ్‌లో సేవలు చేయడానికి ముందుకు వచ్చినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల ప్రభాకర్, చిలుకూరి నిరంజన్ మాట్లాడుతూ సమిష్టి కృషితో లయన్స్ క్లబ్ ద్వారా సేవలందిస్తామని, దేవరకొండ లయన్స్‌క్లబ్ సేవలు జిల్లాలోని మొదటి స్థానంలో ఉంచుతామని వీలైనన్ని సేవా కార్యక్రమాలు చేసి లయన్స్ క్లబ్‌ను మరింత ముందుకు తీసుకెళ్ళడానికి కృషి చేస్తామని వారు తెలిపారు.





అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి డాక్టర్ పి.జె శ్యామ్‌సన్, గాజుల రాకేష్, చీదేళ వెంకటేశ్వర్లు, వనం బిక్షమయ్య, పగిడిమర్రి శ్రీనివాసులు, వనం శ్రీనివాసులు, బెజవాడ నరేందర్ తదితరులు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, జూన్ 03, ప్రభాతవార్త: దేవరకొండ పట్టణంలో నిర్వహించిన డిపిఎల్ సీజన్ 3 జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు



చేసిన బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని గెలిచిన జట్లుకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరాజ్ ఖాన్, వెంకటేష్ గౌడ్, పున్న వెంకటేశ్వర్లు, సురేష్ గౌడ్, కిన్నెర హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిని కలిసిన జిల్లా అధ్యక్షుడు

తుర్కపల్లి ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు సంతోష్ నాయక్ సోమవారం జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ బిల్లును, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు,



భారతదేశంలో ఒకే కులం ఒకే భాష మాట్లాడే బంజారాలకు బంజారా భాషను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కోరారు.

## లక్షకు పైగా మెజార్టీతో భువనగిరి ఎంపి అభ్యర్థి చామల గెలుపు ఖాయం

...వెన్నమనేని

మర్రిగూడ,3జూన్,ప్రభాతవార్త: నేడు జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి లక్షకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీంద్రరావు అన్నారు. సోమవారం ఆయన మర్రిగూడ మండల విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారధ్యంలో నియోజవర్గం నుండి భారీ ఓట్లు రానున్నట్లు ఆయన



ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంపి నియోజకవర్గ స్థాయిలో ఉన్న 7 నియోజకవర్గాలలో కంటే మునుగోడు నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు.అత్యధిక మెజార్టీ ఓట్లు రానున్నట్లు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ విజయం భారతీయుల విజయం

...కాసాల

చండూరు రూరల్,3జూన్,(ప్రభాతవార్త): దేశం ధర్మం వర్ధిల్లాలని హృదయంలో దేశభక్తి నింపుకుని బిజెపికి విజయాన్ని అందించడం ఇది భారతీయుల విజయం అని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల అన్ని సర్వే సంస్థలు భారతీయ జనతా పార్టీకి మెజార్టీ స్థానాలు ఇచ్చాయని, మరి



కొన్ని గంటల్లో ఫలితాలు రానున్న వేళ దేశ ప్రజలు సంబరాలు జరుపుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.కాగా దేశ విచ్ఛిన్నకర శక్తుల కుట్రలను తిప్పి కొట్టి నరేంద్రుడికి పట్టం కట్టడం వెలకట్టలేనిదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఫోటో రైటప్: దేవరకొండ 6

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఏబివిపి నాయకులు యలమల గోపిచంద్

దేవరకొండ, జూన్ 03, (ప్రభాతవార్త): విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలోనే పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దుచేసి వారిపైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఏబివిపి నాయకులు యలమల గోపిచంద్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో సమావేశం



నిర్వహించి మాట్లాడారు. నిబంధ నలను తుంగలో తొక్కు తున్నారని ఆరోపించారు. ధనార్జనే ధ్యేయంగా డొనేషన్లు, స్పెషల్ ఫీజులు, బస్సు ఫీజులు, యూనిఫామ్స్, పుస్తకాల ఫీజులని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా వేదిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. పేద ప్రజలను ప్రైవేట్ పాఠశాలలుదోపిడి చేస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా అధికారులు చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాలలపై పకడ్బందీగా చర్యలు తీసుకొని దోపిడి అరికట్టాలని గోపిచంద్ ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఏబివిపి నాయకులు ఉన్నారు.

# ముగిసిన వేసవి ఉచిత హాకీ శిక్షణ శిబిరం

*చిట్యాల రూరల్, జూన్ 03, ప్రభాతవార్త:*

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో గత నెల 1నుండి నిర్వహిస్తున్న వేసవి ఉచిత హాకీ శిక్షణా శిబిరం సోమవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా యువజన మరియు క్రీడా శాఖ జిల్లా అధికారి మక్బుల్ మహమ్మద్‌తో పాటు జెడ్పిటిసి సభ్యురాలు సుంకరి ధనమ్మ యాదగిరి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ శిబిరంలో చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 70 మంది విద్యార్థులు పాల్గొని హాకీ క్రీడలో శిక్షణ పొందారు. శిక్షణ పొందిన విద్యార్థులకు వారు ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే జెడ్పిటిసి సభ్యురాలు సుంకరి ధనమ్మ యాదగిరి గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్‌లు విద్యార్థులకు సాక్సులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక శారీరక ఆరోగ్యం కలుగుతాయని క్రీడలతో ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన పట్ల నరసింహ శిక్షణ పొందిన విద్యార్థులకు



అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, కొండ పరమేష్, జాతీయ క్రీడాకారిణి మర్రి కల్పన, జన్నపాల కిషన్, కొయ్యడి సత్యనారాయణ, సాగర్ల వెంకటేష్, వరికుప్పల శేఖర్, ఉయ్యాల నాగరాజు, వెలుగు చంద్రశేఖర్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

## మారగోని ముత్తయ్య మృతదేహానికి పూలమాల వేసిన సిపిఐఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు

*కేతేపల్లి, జూన్ 03, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మారగోని ముత్తయ్య (80) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆయన మృతదేహానికి సిపిఐఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తయ్య తను జీవించి ఉన్నంతకాలం ఎర్రజెండాతో పాటు ఉండి ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగే అన్ని ప్రజా పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నటు వంటి వ్యక్తి ఇతనే స్ఫూర్తితో గ్రామంలోని ప్రజలందరూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగేప్రజా పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య,



సిపిఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, డివైఎఫ్ఐ నాయకులు పుట్ట వెంకటేష్, మారోగోని శంకరయ్య రాములు, ఆలకుంట్ల సైదులు, చిలుముల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చిట్యాల, జూన్ 03, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీలో స్థానిక బిఎన్ రెడ్డి గార్డెన్స్‌లో అరవింద్ హైస్కూల్‌కు చెందిన 2012 13 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల పాఠాలు బోధించి ఉన్న స్థాయిలో ఎదిగేలా చేసిన గురువులకు సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్ హైస్కూల్ గురువులు జమ్రోద్దీన్, జానకీ రామ్‌రెడ్డి, నరసింహ, యాదగిరిరెడ్డి, గణేష్, శ్రావణ్, పద్మ, లక్ష్మి విద్యార్థులు ఎండి యాసిన్, విజయ్ కుమార్, నవీన్ కుమార్, శివకుమార్, ఎండి అస్లాం, నవీన్‌కుమార్, రాజేష్, వేణు, శ్రీకాంత్, రమేష్, రవి, మహేష్, శ్రావణ్, రవీందర్, శిరీష, ధనలక్ష్మి, నిఖిత, మహాలక్ష్మి, ఝాన్సీ, కవిత, రోజా, మహాలక్ష్మి, అనూష, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బ్యూటీషన్ కేంద్రం ప్రారంభం

*చౌటుప్పల్, జూన్ 3 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత బ్యూటీషన్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం స్థానిక ఎంఎఆర్ షాదీకాణాలో అభ్య ఫౌండేషన్ ఆధ వ్యర్యంలో ఏర్పాటు చేసిన బ్యూటీషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంబించారు. ఈ కార ్యక్రమంలో ఫౌండేషన్ యూత్ ఎంపవర్మెంట్ డా॥మూర్తి, కో-ఆర్డినేటర్ మంగ, బ్యూటీషన్ టీచర్ మహేశ్వరీ తదితరులున్నారు.



## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు ఘన స్వాగతము



**సంస్థాన్‌నారాయణపురం, జూన్ 3 ప్రభాతవార్త** గట్టుప్పల్ మండలంలో ఓ ప్రైవేటు కార ్యక్రమంలో పాల్గొనేందుకు సంస్థాన్‌నారాయణపురం మండలం మీదుగా వెళ్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్‌కు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గనం నర్సింహా ఆధ్వర్యంలో సోమవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీస్, బాలక్రిష్ణ, జక్కిడి చంద్రారెడ్డి, కొన్‌రెడ్డి నర్సింహా, రాచకొండ రమేష్‌బాబు, ఉప్పల నాగరాజు, కుందారపు యాదయ్య, రేవనపల్లి గోపాల్, చిలివేరు శంకర్ తదితరులున్నారు.

## అతిధి ఉపాధ్యాయుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సంస్థాన్‌నారాయణపురం, జూన్ 3 ప్రభాతవార్త** తెలంగాణ బాలుర గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సం.రానికి ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధించేందుకు విద్యార్హతలు, అనుభవం కలిగిన అతిధి ఉపాధ్యాయుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులను బోధించేందుకు, నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్సు) కొరకు అర్హత కలిగిన వారు ఈ నెల 10వ తేదీ లోగా అర్హత, అనుభవం పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## కౌంటింగ్ ఏజెంట్‌ల వద్ద ఇవి తప్పనిసరి

**జనగామ టౌన్, ప్రభాతవార్త :**పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ఏజెంట్ల వద్ద ఉండాల్సిన ఫామ్స్ గురించి జనగామ జిల్లా అధికారులు వివరించారు. ఈసందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 8గంటల నుంచి ప్రారంభించే కౌంటింగ్ కోసం ఏజెంట్‌గా వెళ్లే వారు తప్పనిసరిగా ప్రతీ బూత్‌లో పోలింగ్ పూర్తయిన తరువాత ఎన్ని ఓట్లు పోలయ్యాయనే వివరాలతో పీవో సంతకం చేసి ఏజెంట్లకు ఇచ్చిన ఫామ్-17సి, అలాగే ఆర్వో జారీచేసిన కౌంటింగ్ ఏజెంట్ నియామక పత్రం ఫామ్ 18 ఉండాలని తెలియచేశారు.




## మిత్రుని కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు

*నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త*



తమ వెంట 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న మిత్రుడు విధివశాత్తు ప్రమాదానికి గురై అకాల మరణం చెందగా ఆయన కుటుంబా నికి తమ వంతు సహాయం అందజేశారు తోటి విద్యార్థులు. వివరాలలోకి వెళ్ళగా మండలంలోని యల్లారెడ్డిడగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నపాఠశాలలో 1994 నుండి 1999 వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ తోటి మిత్రుడు జానిమియా ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందగా బాధాతప్త హృదయంతో తోటి మిత్రులు అందరూ తమకు తోచినంత ఆర్థిక సహాయాన్ని సేకరించి ఆయన కుటుంబ సభ్యులకు అందించారు.భవిష్యత్తులో కూడా ఎటువంటి అవసరం వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.దాదాపు 50 మంది మిత్రులు కలిసి సేకరించిన రూ.63,500/- తమ వంతు సహాయంగా ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందించారు.కార్యక్రమంలో చందా రాంబాబు, పొడిశెట్టి శంకర్, డి.శంకర్, నాగరాజు, నాగయ్య, సుదర్శన్, కృష్ణయ్య, రమేశ్, మేడి రమేశ్, రమేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అండమ్మకు నివాళులు అర్పించిన మాజి జడ్‌పిటిసి

*నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త*



మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన కట్ట అండమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ సోమవారం ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యునియన్ సభ్యుల అభివృద్ధికి తోడ్పడతా - మర్రి యాదగిరి

**నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త** మండల ప్రైవేట్ ఎలక్ట్రీషన్‌లకు వచ్చే సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తానని మండల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ యునియన్ అధ్యక్షుడు మర్రి యాదగిరి అన్నారు.సోమవారం నార్కట్‌పల్లి మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి యాదగిరికి యునియన్ గౌరవ అధ్యక్షుడు బోడ వెంకన్న మరియు కొప్పు అంజన్ కుమార్ లు వివాహ వారి ్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యునియన్ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానించారు.యునియన్ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరి వాడిలా మెలిగే యాదగిరి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో యునియన్ సభ్యులు హర్షోల్లాసాలతో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఐదు ఫిర్యాదులు



ప్రభాతవార్త, సూర్యాపేట: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 5 ఫిర్యాదులు వచ్చాయి. వివిధ సమస్యలపై బాధితుల నుండి వచ్చిన అర్జీలను, జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ.. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల, జూన్ 3, ప్రభాతవార్త: మున్సిపాలిటీలోని రెండవ వార్డుకి చెందిన కూరాకుల బక్కమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన బక్కమ్మ స్థానిక రెండవ వార్డు కౌన్సిలర్ కోనేటి కృష్ణ ద్వారా ఎమ్మెల్యే వీరేశం దృష్టికి తీసుకెళ్ళారు. వీరి సమస్యను విని ఎమ్మెల్యే రెండు లక్షల యాభైవేలు ఎల్ఓసిని మంజూరు చేయించారు. సోమవారం బక్కమ్మ కుటుంబానికి మంజూరైన రెండు లక్షల యాభైవేలు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, రెండో వార్డు కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఎస్‌కె ఇబ్రహీం, పరమేష్, శేఖర్, బొబ్బల రామ్‌రెడ్డి, కుక్కల మోహన్, రామిడి శ్రవణ్‌రెడ్డి, పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం బీఆర్ఎస్



ఆలేరు ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా ఉండే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం మే అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల వేడుకలు పురస్కరించుకొని, సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గులాబీ జెండా పట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రం సాధించి సబండ వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాలు పునాదుల మీద ఏర్పడ్డ రాష్ట్రమని, ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేషన్, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు పత్తి వెంకటేష్, కుండే సంపత్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, దయ్యాల సంపత్, ఎండీ.ఫయాజ్, కొలుపుల హరినాథ్, ప్రశాంత్, టింకు, బింగి రవి, కుత్తటి అంజత్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నీళ్ళు పెట్టిస్తున్న కంకర రోడ్డు

- కాచారం గ్రామ ప్రజలు బాధలు తీరేనా
- కంకర వేసి 10 నెలలు గడుస్తున్నా తారు వేయడంలో గుత్తేదారు నిర్లక్ష్యం
- పాలకులు, సంబంధిత అధికారులకు పట్టదా
- గ్రామ ప్రజలు నరకం అనుభవించడానికే ఈ రోడ్డు వేశారా
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, పాదాచారులు
- గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో రెండు కిలోమీటర్ల మేర నడవవలసి ఉంది
- వృద్ధులు, గర్భిణీలు ఈ కంకర రోడ్డుపై నిత్యం నరకం అనుభవిస్తున్నారు
- పశువులు, గొర్రెలు సైతం ఈరోడ్డుపై నడవలేక ఇబ్బంది పడుతూన్నాయి
- మట్టిరోడ్డు ఉన్నప్పుడే మంచిగున్నది కంకర వేసి కన్నీళ్ళు పెట్టిస్తున్నారని గ్రామస్తుల ఆవేదన



దేవరకొండ, జూన్ 03, ప్రభాతవార్త: దేవరకొండకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాచారం గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదు, బస్ సౌకర్యం కూడా లేదు. ఎన్నో ఏళ్ళుగా ఇబ్బందు లు ఎదుర్కొంటూ ఆ రోడ్డు మార్గాన తమ పనుల నిమిత్తం దేవరకొండ ప్రాంతానికి వచ్చి వెళ్తుంటారు. 2కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్ళి బస్సు ఎక్కి దేవరకొండ ప్రాంతానికి వెళ్ళాలి. విద్యార్థులు, ప్రజలు ప్రతిరోజు ఆ రోడ్డు మార్గాన నడవాల్సిందే ఇదే మార్గంలో ద్విచక్ర వాహనాలు ఉన్న కొంత మంది ఈ రోడ్డు మార్గాన్ని దేవరకొండ ప్రాంతానికి వెళ్తుంటారు. కానీ తాటికోల్ రోడ్డు నుండి కాచారం మీదుగా మొద్దులకుంటతండా, శత్రుతండా, బండమీది తండా మీదుగా దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు వరకు దాదాపు 7 కిలోమీటర్ల మేర మట్టి రోడ్డును బిటి రోడ్డుగా మార్చడానికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు రూ. 5కోట్లకు పైగా మంజూరు చేయడంతో ఈ గ్రామాల ప్రజలు సంబరపడ్డారు. అంతలోనే రోడ్డుపట్టిన కాంట్రాక్టర్ కంకర వేసి చదును చేసి వదిలివేయడంతో కాచారం గ్రామ ప్రజలను 10నెలలుగా ఈ కంకర రోడ్డు కన్నీళ్ళు పెట్టిస్తుందని తాటికోల్ రోడ్డు నుండి కాచారం వరకు 2 కిలో మీటర్ల పైగా గత 10నెల‌ల క్రితం కంకర వేసి చదును చేసిన తర్వాత అసెంబ్లీ ఎన్నికలకు ఎలక్షన్ కోడ్ వచ్చింది. ఆ తర్వాత రోడ్డును ఏర్పాటు పనులను మధ్యలో నిలిపివేయడంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆరోడ్డు గురించి పట్టించుకునే నాధుడే లేరు. ఈ 2 కిలో మీటర్ల రోడ్డుపై కంకర పోయడంతో నిత్యం ప్రజలు, వృద్ధులు, గర్భిణీలు నడవలేక ఇబ్బందులు పడుతూ నరకం అనుభవిస్తున్నారు. వాహనాలు ధ్వంసం అయ్యి ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ద్విచక్ర వాహనదారులు, ప్రజలు రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు. పశువులు, గేదెలు, గొర్రెలు సైతం ఈ రోడ్డుపై నడవలేక ఇబ్బంది పడుతున్నారు. ఈరోడ్డుపై కాచారం గ్రామం ప్రజలతో పాటు తండాలకు నిత్యం ప్రజలు వెళుతుంటారు. రోడ్డు ఇలా ఉండడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గేదెలను పెంచి వాటి పాల మీద జీవనోపాధి పొందుతున్న 30 కుటుంబాలు గ్రామంలోకి పాలబండి రాకపోవడంతో 2కిలోమీటర్ల మేర ఈ కంకర రోడ్డుపై పెళ్ళి రోజు రాత్రివేళ ఇబ్బందులు పడుతూ పాలు పోసి వస్తున్నారు. రోడ్డును తవ్విపాడు చేశారని, ఈ కంకర రోడ్డుపై వెళ్ళాలంటే 10నెలలుగా నరకయాతన పడుతున్నామని కనీసం రోడ్డు రోలర్ అయిన తోలండి అని రైతులు, ప్రజలు ప్రతి రోజు వేడుకుంటున్నారు. మట్టిరోడ్డు ఉన్నప్పుడే మంచిగున్నదని కంకర వేసి కన్నీళ్ళు పెట్టిస్తున్నారని గ్రామస్తులు కన్నీళ్ళు పెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని కాచారం గ్రామ ప్రజలతో పాటు, తండాల ప్రజలు కోరుతున్నారు.

# కురిసిన భారీ వర్షం.. చల్లబడ్డ వాతావరణం

**వానాకాలం పంటకు సన్నద్ధమవుతున్న అన్నదాతలు**

**ఊపిరి పీల్చుకున్న ప్రజలు**

**జిల్లా వ్యాప్తంగా 736 మి.మీ.వర్షపాతం నమోదు**



నేరేడుచర్ల జూన్ 3 ప్రభాతవార్త : సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ఆదివారం రా త్రి నుండి సోమవారం తెల్లవారుజాము వరకు భారీ వర్షం కురిసి వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లావ్యాప్తంగా అధికారుల సమాచారం ప్రకారం 736.0 మిల్లి మీటర్లు సరాసరి 32.0 మిల్లి మీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో వర్షం కురవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇప్పటి వరకు భానుడి భగ భగతో తల్లడిల్లిన ప్రజలు ఒకేసారి ఊహించని విధంగా వర్షం పడటంతో వాతావరణం చల్లబడగా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలో సాగు భూములు నెర్రబారగా రాత్రి కురిసిన వర్షంతో పులకరించిన భూమి సాగుకు అనుకూలంగా మారిందని వానాకాలం పంటకు అన్నదాతలు శ్రీకారం చుడుతూ వ్యవసాయ పనులు ప్రారంభించడానికి సిద్ధమవుతున్నారు. సోమవారం కూడా మబ్బులతో కూడిన వాతావరణం ఉంది. భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి సైతం ఇబ్బంది పడుతున్న గృహస్తులకు ఈ వర్షంతో భూగర్భ జలాలు పెంపొంది తాగునీటి ఇబ్బందులు తొలగిపోయే అవకాశం ఉందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో నాగారం మండలంలో 17.6, తిరుమలగిరిలో 32.8, తుంగతుర్తిలో 32.4, మద్దిరాల 22.8, నూతన్‌కల్ 22.2, జాజిరెడ్డిగూడెం 16.4, సూర్యాపేట 22.4, ఆత్మకూర్ ఎస్ 14.0, మోతె 34.2, చివ్వెంల 6.8, పెన్‌పహాడ్ 42.4, మునగాల 23.4, నడిగూడెం 46.2, అనంతగిరి 47.4, కోదాడ 86.6, చిలుకూరు 72.2, గరిడేపల్లి 14.8, నేరేడుచర్ల 12.6, పాలకీడు 24.2, మఠంపల్లి 25.2, హుజూర్‌నగర్ 43.2, మేళ్లచెరువు 48.8, చింతలపాలెం 27.4, మి.మీటర్ల వర్షపాతం నమోదైంది.

## నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ చర్యలు

**సిఐ చరమందరాజు**

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 3 ప్రభాతవార్త : నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ జి.చరమందరాజు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయాధికారులతో కలిసి ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసి డీలర్లకు పలు నిబంధనలపై ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు లోబడి విత్తనాలను, ఎరువులను అమ్మాలని తెలిపారు. నిర్దేశించిన ధర కన్న ఎక్కువ ధరకు అమ్మినా, లేదా బ్లాక్ మార్కెట్‌కు విత్తనాలు తరలించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేసే పరిస్థితి ఉంటుందని తెలిపారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై నిఘా ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు. అలాగే హుజూర్‌నగర్ పట్టణంలోని రామస్వామి గుట్టకాలనీ, నేరేడుచర్ల పట్టణంలో ఉన్న రైతు వేదికల వద్ద డీలర్లతో, ఫర్టిలైజర్ యజమానులతో నిర్వహించిన అవగాహన కార్య క్రమంలో ఏడీఏ సంధ్యారాణితో కలిసి డీలర్లకు,షాపుల యజమానులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ఐ జి.ముత్తయ్య, ఇతర అధికారులు ఉన్నారు.





# కట్ట మిగిలింది.. చెరువు మాయమైంది..





కబ్జాలతో..కుంటలా మారిన తడకమళ్ల చిన్న చెరువు

## అధికారులకు మొరపెట్టుకున్న మత్స్య సహకార సంఘం సభ్యులు

**మిర్యాలగూడ, జూన్ 3 ప్రభాతవార్త :** గ్రామానికి జలసిరులు అందించిన చెరువది..స్వార్థపూరితమైన మానవులు అక్రమ కబ్జాలకు పాల్పడడంతో..చెరువు కాస్త కుంటగా మారి దర్శనమిస్తోంది. చెరువు క్రమేపి మాయమవుతున్న కేవలం కట్ట మాత్రమే మిగిలిన దుస్థితిలో ఉన్న పరిస్థితి మిర్యాలగూడ మండలం తడకమళ్ల చిన్న చెరువుది. కళ్ళముందే విచ్చలవిడిగా కబ్జాల పాలవుతున్న చెరువును కాపాడాలంటూ మత్స్య సహకార సంఘం సభ్యులు గ్రామస్థాయి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు అధికారుకుల వినతిపత్రాలు అందజేశారు. తడకమళ్లలోని సర్వే నెంబర: 784లో 145.05 ఎకరాల విస్తీర్ణంలో చెరువు విస్తరించి ఉండేదని అధికారిక రికార్డులు తెలుపుతున్నాయి. కానీ ఏళ్ల తరబడి చెరువు సమీపంలో ఉన్న రైతులు కొందరు కొంచెం కొంచెంగా చెరువు భూములను కబ్జా చేస్తూ రావడంతో సుమారు 70 ఎకరాల మేర కబ్జాల పాలయిందని మత్స్య సహకార సంఘం సభ్యులు అరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి, మామూళ్లమత్తులో పడి కబ్జాలపై పట్టింపు లేకపోవడంతో అనేక సంవత్సరాలుగా విచ్చలవిడిగా కబ్జాలు కొనసాగుతూనే ఉన్నాయని వారు అరోపిస్తున్నారు. 140 ఎకరాల్లో ఉన్న అతిపెద్ద చెరువు కాస్త సగానికి సగం కబ్జాలపాలై చిన్న నీటి కుంటలాగా దర్శనమిస్తోందని, ఈ చెరువును నమ్ముకొని మత్స్యకార కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, ఏడాదికి ఏడాది చెరువు కబ్జాల పాలుకావడంతో చెరువులో చేపల పెంపకం ప్రశ్నార్థకంగా మారిందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు పర్యాయాలు నీటి పారుదలశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని, గత నెల 6న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తడకమళ్ల మత్స్య సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారబోయిన ఎల్లయ్య, పంగ చిన్న నాగయ్యలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాల చెరువు నుండి కాపాడి తమకు న్యాయం చేయాలంటూ వేడుకుంటున్నారు. వారిలో ఉపాధ్యక్షుడు బిక్షం, సభ్యులు నారాయణశ్రీను, పశువుల నాగరాజు, నల్లమేకల సోమయ్య తదితరులున్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు

## బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## కలుషిత మంచినీరు తాగిన వారందరికీ వేద్య పరీక్షలు నిర్వహించాలి

## ఎప్పటికప్పుడు మంచి నీటి సరఫరాను పరిశీలించాల్సిన ఎమ్మెల్యే ఎక్కడ?

## ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమే...మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ అర్బన్, జూన్ 3, ప్రభాతవార్త:** నల్లగొండ కాపురాల గుట్ట వద్ద గల హిందూపూర్ 10 లక్షల గ్యాలన్ల నిలువ సామర్థ్యం గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లో 11 రోజుల క్రితం ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడంతో రెండు మూడు రోజులుగా మంచినీరు దుర్వాసనతో రావడంతో స్థానికులు ఆందోళన చెందడంతో సిబ్బంది ట్యాంకును పరిశీలించగామే 24వ తేదీ నాడు అదే ప్రాంతానికి చెందిన ఆవుల వంశి అనే యువకుడు ట్యాంక్‌లో పడి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలస్తుందని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. గత 11 రోజులుగా కలుషిత మంచినీరు తాగుతున్న ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇది కచ్చితంగా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లనే జరిగిందని పేర్కొన్నారు. వేసవికాలంలో ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరాపై సమీక్ష నిర్వహించవలసిన స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో అధికారులు నిర్లక్ష్యం వహించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కలుషిత మంచినీరు తాగి తీవ్రభయాందోళనలో ఉన్న ప్రజలకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. బాద్యులైన అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజల పక్షాన తాము తీవ్ర నిరసనలు తెలియ చేస్తామని ప్రకటనలో తెలిపారు. నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కౌన్సిలర్ మారగొని గణేష్ తెలియజేశారు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత



కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్ల 144 సెక్షన్ అమలు

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ అనిశెట్టి దుప్పలపల్లి గోడౌన్స్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఎన్నికల ఫలితాలు ఎలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 630 మంది అదికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ అన్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగన కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగటం చేయకూడదని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నియమావళి ప్రకారం అనుమతులు లేకుండా సభలు సమావేశాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు సెల్ ఫోన్లు, నిషేదిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, లిక్విడ్, వాటర్ బాటిల్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే (ప్రధాన ఏజెంట్లు/ కౌంటిగ్ ఏజంట్లు) మీడియా ప్రతినిధులు ఎన్నికల అధికారి జారీచేసిన ఫోటో గుర్తింపు గుర్తింపు కార్డు తప్పక వెంట ఉంచుకొని తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా కేటాయించిన పార్కింగ్ స్థల వాహనాలు పార్క్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.



# సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ దాడులు



డాక్యుమెంట్ రైటర్లను అదుపులోకి తీసుకున్న అధికారులు

## ఫైళ్లను స్వాధీనం చేసుకుని విచారణ

ప్రభాతవార్త, సూర్యాపేట:ఆరోపణల నేపథ్యంలో సూర్యాపేట సబ్ రిజిస్టర్



కార్యాలయంపై సోమవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. కార్యాలయంలో అవినీతి చోటు చేసుకుందని పలుసార్లు ఫిర్యాదులు రావడంతో ఏసీబీ అధికారులు స్పందించారు. చాకచక్యంగా కార్యాలయంపై దాడులు నిర్వహించి వాస్తవాలను రాబట్టారు. డాక్యుమెంట్ రైటర్లను విచారించిన మీదట లంచాల పర్వం కొనసాగుతుందనేది బహిర్గతమైంది. లంచం ముట్ట చెబితే ఏ పనినైనా అవలీలగా పూర్తవుతుందనేది ఏబీసీ అధికారులు చేసిన దాడులతో తేటతెల్లమైంది. సూర్యాపేటకు చెందిన ఎం.వెంకటేశ్వర్లు తన కూతురు ఇచ్చిన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించేందుకు కొంతకాలంగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. సబ్ రిజిస్టర్ సురేందర్ నాయక్ డాక్యుమెంట్ రైటర్ల ద్వారా లంచాన్ని అడిగినట్లు ఏసీబీ అధికారులు విచారించి గుర్తించారు. బాధితుడు వెంకటేశ్వర్ల నుంచి రూ.99,200ను డాక్యుమెంట్ రైటర్లు కే.శ్రీనివాస్, టి.వెంకటరెడ్డి తీసుకున్నట్లు ఏసీబీ అధికారుల విచారణలో తేలింది. దీంతో వారిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కార్యాలయంలో ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో ప్రొడ్యూస్ చేయనున్నట్లు ఏసీబీ అధికారులు విలేకరులకు తెలిపారు. గతంలో సబ్ రిజిస్టర్ సురేందర్ నాయక్ 2007 పరిగిలో, 2018 మల్కాజిగిరిలో ఏసీబీ ట్రాప్కు గురైనట్లు అధికారులు తెలిపారు. ఎవరైనా అధికారులు లంచాలు అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫోన్ చేయవచ్చని ఏసీబీ అధికారులు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

## జిల్లా మహిళా సాధికారితా బృందం మిషన్ కోఆర్డినేటర్ హర్ష



**మోటకొండూరు ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా సాధికారిత మిషన్ కో ఆర్డినేటర్ హర్ష అన్నారు. ఆమె సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో ఆలేరు ఐసిడిఎస్ అంగన్వాడీ సెక్టార్ సమావేశంలో పాల్గొని మహిళా సాధికారతపై మహిళలకు అవగాహన కల్పించారు. జిల్లా మహిళా, శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం, అంగన్వాడీ టీచర్లకు మహిళ ప్రముఖ్యత, లింగ సమానత్వం, గృహ హింస చట్టం, బాల్య వివాహాలు, పిసిపిఎన్‌డిటి చట్టం 2012, స్వీయ స్వాతంత్ర్యం, ఆర్థిక అభివృద్ధి ఆర్థిక స్వాతంత్ర్యం, సుకన్య సమృద్ధి యోజన ఖాత గురించి అత్యవసర సమయంలో అవసరం అయ్యే హెల్ప్ లైన్ నెంబర్‌లు 181, 1098 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మెటకొండూర్ సెక్టర్ సూపర్వైజర్ జ్యోతి, జెండర్ స్పెషలిస్ట్ నికిత, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసి మనీషా, శోభ, రాధిక, అనురాధ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు ప్రవేశ పరీక్ష లేకుండా గురుకులాల్లో సీట్లు

### -రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పిల్లలకు ప్రవేశం

### -బాలల సంక్షేమ సమితి చైర్మన్ చింతా కృష్ణ

*మిర్యాలగూడ, జూన్ 3 ప్రభాతవార్త*

అనాధ పిల్లలకు ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకులాల్లో చేర్పించేందుకు నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందనఅధ్వర్యంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జిల్లాలో చేపట్టామని జిల్లా బాలల సంక్షేమ సమితి (జువైనల్‌కోర్టు) చైర్మన్ చింత కృష్ణా తెలిపారు. సోమవారం మిర్యాలగూడ మండల పరిషత్‌హాల్‌లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధ్వర్యంలో అదరణ, పరిరక్షణఅవసరంపై బాలల ప్రత్యేక కార్యక్రమంలో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పిఓఐసి అధ్వర్యంలో సర్వే నిర్వహించగాసుమారు 45మంది పిల్లలు తల్లిదండ్రులు చనిపోయి అమ్మమ్మ, తాతల, మామయ్య తదితరులు దగ్గర ఉండి కొంతమంది చదువుకుంటున్నారనిమరికొంత మంది బడుల్లో చేరలేదన్నారు. పోషిస్తున్న వారిపై భారం పడకుండా అనాధ పిల్లల స్థాయిన బట్టి అయా తరగతుల్లో చేర్పించి చర్యలు తీసుకుమంటాని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ గురుకులాల్లో ఖాళీలున్నాయో అక్కడ పిల్లలను చేర్పించేందుకు సిద్దంగా ఉండాలని కోరారు. ఒకోక్క విద్యార్థిపై లక్షన్నర వరకు ఖర్చు చేసి గురుకులాల్లో ఉన్నత ప్రమాణాలతో పాఠశాల,



కళాశాలస్థాయి నాణ్యమైన విద్యనందిస్తున్నారని, వాటిలో సీటు దొరకడం కష్టమైన జిల్లా కలెక్టర్ చొరవతో అనాధల బంధువులపై బారం పడకుండా ఈ వసతి కల్పించారన్నారు. ప్రతి విద్యార్థి వయస్సు, తరగతిని బట్టి అయా గురుకులాల్లో సీటు కల్పిస్తారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బాలల సంక్షేమ సమితి(జువైనల్‌కోర్టు) సభ్యులు కొండ వెంకన్న, భాస్కర్, వెంకటరమణ, లీగల్ అఫీసర్ ఎం.వెంకన్న, పిఓఐసి తేజ, పిఓఎన్ఐసి విద్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారి అదేశాలు బేఖాతర్..యధేచ్ఛగా కొనసాగుతున్న పొగాకు ఉత్పత్తుల దందా

*మిర్యాలగూడ, జూన్ 3 ప్రభాతవార్త*



రాష్ట్రంలోనే ప్రముఖ వ్యాపార, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ పట్టణం అక్రమార్కులకు అడ్డాగా మారిన విమర్శలు వినవస్తున్నాయి. ప్రజారోగ్యాన్ని గాలికి వదలేసిన వ్యాపారులు తమ అక్రమ వ్యాపారాల ద్వారా డబ్బుని దండుకోవడంతో వినియోగదారులమొర అలకించిన రాష్ట్రస్థాయ అధికారి అదేశాలు బేఖాతరయ్యాయి. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లో అక్రమ గుట్కా, పాన్ మసాలా, పొగాకు, నికోటిన్ల వినియోగంపై రాష్ట్ర ఫుడ్‌సేఫ్టీ కమిషనర్ వీటి వినియోగంపై నిషేదం విధించారు. అయినప్పటికీ సంబంధిత శాఖల కొందరిఅధికారుల కనుసన్నలలో జరుగుతున్నప్పటికీ చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై సామాజికవేత్తలు సరికొండ రుషికేశ్వర్‌రాజు, చిలుములకొండల్, దేవులపల్లి కార్తీక్‌లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని గణేష్‌మార్కెట్‌లో గుట్కా ప్యాకెట్లనుదగ్ధం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఏర్పాటులో కెసిఅర్ కీలక పాత్ర

*మిర్యాలగూడ, జూన్ 3 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కెసిఅర్ పోరాటంతోనే సాధ్యమైందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని బిఅర్ఎస్ కార్యాలయంలోసోమవారం తెలంగాణ అవిర్భావ వేడుకల ముగింపు కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమరుల త్యాగంతో పాటు కెసిఅర్ చేసిన ఉద్యమ ఫలితంతో తెలంగాణ రాష్ట్రం సిద్దించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతిప్పన విజయసింహారెడ్డి, డిసిఎంసి చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఎఎంసి మాజీ చైర్మన్లు చిట్టిబాబునాయక్, బైరం బుచ్చయ్య, రాష్ట్ర నాయకులు నాగార్జునాచారి, మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, 1వ వార్డు ఇంచార్జి పూనాటి లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్, కోదాట రమ, ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు భక్తి భావాలను పెంపొందించుకోవాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, జూన్ 3 ప్రభాతవార్త*



ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. సోమవారంమిర్యాలగూడ మండలం సామగానితండాలో నిర్వహించిన బొడ్రాయి మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బిఎల్అర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, సిద్దూనాయక్, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నాయీ పిల్లర్స్ అధ్వర్యంలో చేయూత

*మిర్యాలగూడ, జూన్ 3 ప్రభాతవార్త*



నాయీబ్రహ్మణ యువత బిఎల్అర్ స్ఫూర్తితో మిర్యాలగూడ డివిజన్‌లో నాయీ బ్రాహ్మణ కుటుంబాల సంక్షేమం కోసం తమవంతు సామాజిక బాధ్యతగానిరుపేద నాయీబ్రాహ్మణ సోదరులు సహాయం చేయాలనే ఉద్దేశంతో నాయీ పిల్లర్స్ అసోసియేషన్‌కు శ్రీకారం చుట్టామని సభ్యులు పేర్కొన్నారు. సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన నాయీ సోదరుడు పోలోజు యాదగిరి(ముత్తిరెడ్డికుంట) కుటుంబానికి దహన సంస్కారాల కోసం రూ.3వేల అర్థిక సహాయాన్నిఅందజేసినట్లు తెలిపారు. అనంతరం యాదగిరి మృతదేహం వద్ద నివాళులర్పించారు. నాయీ బ్రాహ్మణ పేద విద్యార్థులకు చేయూత: ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తామని, ఉత్సాహవంతులైన నాయీ యువకుల సహకారంతో భవిష్యత్‌లో సేవా కార్యక్రమాలు చేడుతామని అసోసియేషన్ కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాంచరణ్, సంతోష్, సాయి, అభి, ప్రశాంత్, వెంకట్ తదితరులున్నారు.

## మిర్యాలగూడ వార్త

## ఎంపిపి భూరెడ్డి కళావతి కుటుంబాన్ని పరామర్శించిన

### ఎమ్మెల్యే మందుల సామేల్

*నూతనకల్,3జూన్,ప్రభాతవార్త:*



ఎంపిపి భూరెడ్డి కళావతి మామ గుండ్ల సింగారం గ్రామానికి చెందిన భూరెడ్డి పుల్లారెడ్డి మృతి చెందగా, విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించాం. కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, జడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డి, మాజి సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, నాయకులు పన్నాల మల్లారెడ్డి, బండారు లింగారెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, నకిరేకంటి వెంకన్న, వల్లమల్ల జయకర్, తాడూరి లింగయ్య, సజ్జన్ నాయక్, కుటుంబ సభ్యులు భూరెడ్డి సంజీవరెడ్డి, బద్దం ప్రశాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## యడవెల్లి రేషన్ దుకాణాన్ని తనిఖి చేసినడిటిసిఎస్

### విజయశేఖర్

*నూతనకల్,3జూన్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన రేషన్ దుకాణాన్ని డిటిసిఎస్ విజయ శేఖర్ సోమవారం తనిఖి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంనుండి రేషన్ డీలర్‌పై వస్తున్న ఆరోపణలను ,రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్‌ను పరిశీలించినట్లు వారు తెలిపారు. తదుపరి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారులు పరిశీలన అనంతరం వివరాలను వెల్లడించనున్నట్లు వారు తెలిపారు. ఈ తనిఖీలో రేషన్ డీలర్, గ్రామ స్తులు, తదితరులు ఉన్నారు.

## అకాల వర్షం వల్ల నష్టపోయిన కుటుంబానికి ప్రజా సేవా సమితి సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం చల్లూరు గ్రామం చెందిన కొండల్ నివాసగృహం తీవ్ర ఈదురు గాలుల వర్షానికి ధ్వంసం కావడంతో సోమవారం ప్రజా సేవా సమితి సాయం చేసింది. ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో ఇంట్లోనే కిరాణా ఇతర వస్తువులు బట్టలు ధ్వంసం అయిపోయాయి. ఈ విషం తెలిసిన ప్రజాసేవ సమితి సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేలు ఆర్థిక సాయం చేసి కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని అందజేశారు.

# పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

## పట్టింపులేని అధికారులు



పెన్‌పహాడ్,3జూన్,ప్రభాతవార్త: ప్రభుత్వం ఉచిత కరెంటు అందిస్తున్నది 200ల యూనిట్ల లోపు విద్యుత్ వాడకందారులకు మాత్రమే కానీ గ్రామపంచాయతీ వారికి కాదని తెలియని అధికారులు పట్టపగలే వీధిదీపాలు వెలుగుతున్నప్పటికీ పట్టించుకోని సంఘటన మండల కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో చోటు చేసుకుంది.పట్టపగలే వీధిదీపాలు వెలుగుతున్నా గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతన్నాయి.దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు గ్రామంలో వెల్లువెత్తుతున్నాయి.వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను గ్రామ పంచాయతీ సిబ్బంది,పాలక వర్గం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాలలో కొన్ని స్తంభాలవద్ద అసలే రాత్రిపూట కూడా వీధిలైట్లు వెలగటం లేదని కొందరు ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తుంటే కొన్ని స్తంభాలవద్ద పగలు రాత్రి తేడా లేకుండా వృధాగా వెలుగుతున్న వీధి దీపాలు నిరంతరం వెలుగతూనే ఉంటాయని,దీంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుందని ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ను అందించడానికి వేల కోట్లు వెచ్చిస్తున్న విద్యుత్‌ను ఆదాచేయాల్సిన సంబందిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆన్ ఆఫ్ స్విచ్‌లు లేక గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయని గ్రామాల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేసి పగలు లైట్లు వెలగకుండా నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# తాగునీటి పైపు లీకేజి పట్టింపు లేని అధికారులు

## గేదెలు దొర్లడంతో కలుషిత త్రాగునీరు

## అదే నీటిని తాగుతున్న ఎస్సీ కాలనీ ప్రజలు



పెన్‌పహాడ్,3జూన్,ప్రభాతవార్త: త్రాగునీటి పైపు లీకేజి కావడంతో బురదగుంటగా మారి గేదెలు దొర్లుతున్నా అధికారులు పట్టించుకోని సంఘటన మండలంలోని పెన్‌పహాడ్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్సీ కాలనీవాసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెన్‌పహాడ్ గ్రామ పంచాయతీ స్కీమ్‌బోర్ నుండి ఎస్సీ కాలనీకి గత కొంత కాలంగా మైసమ్మగుడి దగ్గరనుండి బోరు మోటార్ పైప్‌లైన్ ద్వారా త్రాగునీటి సరఫరా కొనసాగుతోంది.గత కొంత కాలంగా పైపుకు లీకేజీ ఏర్పడి గుంటగా మారిలీకేజి నీరు నిల్వ ఉండి అందులో గేదెలు నివాసం ఉంటున్నాయి. అంతేకాకుండా కొందరు అందులోనే కాలకృత్యాలు తీర్చు కుంటున్నారు.కలుషితమైన అదేనీరు ఎస్సీ కాలనీకి పైప్‌లైన్ ద్వారా సప్లై అవడంతో ప్రతి రోజు నీరు సరఫరా అవుతుంది.కలుషిత నీటివల్ల అనారోగ్యంపాలు అయ్యే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. సంబందిత అధికారులు ఇప్పటికైనా స్పందించి లీకేజీకి మరమ్మత్తులు చేయాలని, లేనియెడల అంటువ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేధన చెందుతున్నారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టాని కోరుతున్నారు.

# బీజేపీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నేతలు

మోత్కూర్,ప్రభాతవార్త:



మోత్కూర్ మండల దత్తప్పగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 2వ వార్డు మెంబర్ కంచర్ల మంజుల రెడ్డి, అదే పార్టీకి చెందిన యూత్ నాయకులు, కంచర్ల నరసింహారెడ్డి, ఏనుగుల మచ్చగిరి, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరినట్లు సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, యాదాద్రి జిల్లా బీజేపీ కోశాధికారి గుజ్జ సోమనరసయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఏసీ మోర్చా ఇంచార్జ్ కడియం కళ్యాణ్, మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య, మండల ఇన్చార్జ్ ఏనుగు జితేందర్ రెడ్డి, జిల్లా యువ నాయకులు గుంటి సతీష్, మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, సూతరపు వెంకన్న, నాయిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన షాపులను తనిఖీ చేసిన అధికారులు

తిరుమలగిరి, జూన్ 3, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పలువురి విత్తనాల దుకాణాలలో విజిలెన్స్ అండన ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. గౌస్ ఆధ్వర్యంలో సోమవారం తనిఖీ చేశారు. తనిఖీలలో డీలర్లతో అధికారులు మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా శాపుకు వచ్చే ప్రతి రైతులకు స్టాకు బోర్డు, ధరల పట్టిక కనపడేటట్లు ప్రదర్శించాలని తెలిపారు. డీలర్ అమ్మే ప్రతి సీడ్ కంపెనీ యొక్క ఇన్వాయిస్‌లను తనిఖీ సమయంలో చూపించాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని, స్టాకు రిజిస్టర్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని సూచించారు. విత్తనాలను ఎమ్ ఆర్ పి ధరలను మించి అమ్మరాదని, ఏదైనా పత్తి విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించొద్దని డీలర్లను హెచ్చరించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు డీలర్లు పాల్గొన్నారు.

# రఘునాధపురంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో సోమవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బల్ల మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కటకం ప్రశాంత్ నేత, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు గడ్డమిది రాజు, కటకం గణేష్ నేత, బల్ల మహేష్ నేత, బల్ల హరీష్ నేత, గోలి కిరణ్ నేత, నారాయణ లాలి నేత, చింటు, ఉమేష్, భారత్ పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



# గంగమ్మ దేవాలయంలో చోరీ

పెన్‌పహాడ్,3జూన్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామ శివారులోని మూసి ఒడ్డున ఉన్న గంగమ్మ దేవాలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది.గ్రామస్తులు,యాదవులు తెలిపిన వివరాల ప్రకారం దేవాలయం గేట్లకు ఉన్న తాళాన్ని పగులగొట్టి గుడిలో ఉన్న గంటలు, హుండిలో ఉన్న డబ్బులు దోచుకెళ్లారని తెలిపారు.హుండీలో గల సుమారు 10వేల రూపాయలు చోరికి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. దేవాలయంలో ఉన్న వస్తువులను ఇప్పటికి పలుమార్లు దొంగలు ఎత్తుకెళ్లారని యాదవులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ఈ దేవాలయం పక్కనుంచి రాకపోకలు, ఇసుక రవాణా కొనసాగుతున్నాయని,దీనికి తోడు నారాయణ గూడెం ,నాగుల పాడు,దుబ్బతండా వాసులు దేవాలయం కింది భాగంలో ఉండి వివిద కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.దేవాలయంలో చోరికి పాల్పడిన వ్యక్తులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని యాదవులు డిమాండ్ చేస్తున్నారు.ముఖ్యంగా పోలీసులు పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

త్రిపురారం,3జూన్,ప్రభాతవార్త:



ప్రమదావశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది.వివరాల్లోకెళ్తే..కామారెడ్డి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీపురం గ్రామానికి చెందిన బూర రామచంద్రమ్మ పూరిల్లు ప్రమదావశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఆకస్మికంగా వ్యాపించిన మంటలకు ఇంట్లో సామాన్లు అన్ని దగ్ధమయ్యాయని గ్రామస్తులు తెలిపారు.ఘటనపై మండల ఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్,పంచాయతీ కార్యదర్శి మందడి సతీష్‌రెడ్డితో కలిసి పంచనామా నిర్వహించారు.ఈ ప్రమాదంలో సుమారు 50వేల రూపాయల ఆస్థి నష్టం జరిగినట్లు తెలిపారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకులు కనగంటి మారయ్య కోరారు.

నల్లగొండ ఫొటో: 02,

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి, జూన్ 3, ప్రభాతవార్త :

మండలంలోని బాలాజి గార్డెన్‌లో తొండ గ్రామానికి చెందిన భాసమల్ల భాస్కర్, స్వాతి కూతురు, కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు చిన్నారులను సోమవారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై. నరేష్, సుంకరి జనార్ధన్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 9 నుండి 12 సీట్లు ఖాయం

## -భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 9 నుండి 12 సీట్లు గెలవడం ఖాయమని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలోని దీప్తి హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓట్లను వినియోగించుకొని, అత్యధికంగా 75 శాతం పోలింగ్‌తో రికార్డు స్థాయికి భువనగిరి పార్లమెంట్ చేరిందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. ఇటీవల జరిగిన ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై క్రాసింగ్ ఓటు జరిపి బీజేపీ పార్టీకి తమ ఓట్లను అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్షల కోట్లు అప్పులు చేసి, సామాన్య ప్రజలు డబ్బులు దండుకొని జేబులు నింపుకున్నారని, నాణ్యత పాటించకుండా ప్రాజెక్టును, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసి అధికారుల జీవితాలతో ఆటలు ఆడుకొని, వారి కుటుంబాలను రోడ్లపై పడేశారని ఆరోపించారు. నేను 20 ఏళ్లుగా కాంగ్రెస్‌కు సేవ చేసి అంచలు అంచలుగా ఎదిగి ఈ స్థాయికి వచ్చానని, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎనలేని సేవలు అందించానని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమేనని ఓడిపోయిన, గెలిచిన 18 లక్షల ప్రజలకు తమ సేవలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తి, శ్రద్ధలతో హరే రామ నామ జప యజ్ఞం

## -ప్రసాద దాత డాక్టర్ పుసునాల శివహరి రమణ

*రాజాపేట (ప్రభాతవార్త):*



గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బుదుమ సత్యనారాయణ, నాల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ(మఠం) వంశపారంపర్య పూజారి మహంత్ రామేశ్వర్ దాస్ వైష్ణవ్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. నమిల గ్రామానికి చెందిన పుసునాల మదన్మోహన్ జ్ఞానకార్ధం వారి కుటుంబ సభ్యులు పుసునాల శ్రీనివాసులు, వెంకటలక్ష్మి, డాక్టర్ పుసునాల శివహరి రమణ ప్రసాద వితరణ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

# తెలంగాణ విద్యాధన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్

*రాజాపేట (ప్రభాతవార్త):*

సరోజినీ దామోదర్ ఫౌండేషన్ విద్యాధన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. సోమవారం రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ వివరాలు తెలిపారు. దీని ద్వారా ఎంపికైన ఇంటర్/డిప్లొమా కోర్సులు చేసే అభ్యర్థులకు ఆర్థిక సహకారం అందిస్తారన్నారు. అలాగే ఇంటర్‌లో కనబరిచిన ప్రతిభ ఆధారంగా వివిధ డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ మొదలైన పై చదువులకి 10వేల నుండి 70 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. సంస్థ తరపున మెంటారింగ్ ప్రోగ్రామ్లు కూడా ఉంటాయని, దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాల్లో ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని, ఇప్పటి వరకు తెలంగాణ 1000పైగా విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్ పొందుతున్నట్లు రాష్ట్ర ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మనోజ్‌కుమార్ తెలిపారు. 2024లో గుర్తింపు పొందిన పాఠశాల నుంచి కనీసం 90 శాతం మార్కులతో 9 సీజీపీఏ స్కోర్‌తో పదో తరగతి పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దివ్యాంగులకు 75 శాతం మార్కులు/ 7.5 సీజీపీఏ స్కోర్ సరిపోతుందని, కుటుంబ వార్షికాదాయం రూ.2లక్షలు మించకూడదన్నారు. వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారని, వీరికి మాత్రమే ఆన్లైన్ టెస్ట్, ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తారని ఆయన వివరించారు. ఆన్లైన్ దరఖాస్తుకు చివరి తేదీ జూన్ 15 అని, పదోతరగతి మార్కుల పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, అభ్యర్థి ఫోటో దరఖాస్తుకు జత చేయాల్సిన పత్రాలు అన్నారు. ఆన్లైన్ టెస్ట్, జులై 07 అన్నారు.డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.విద్యధాన్.ఒఆర్‌జినల్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. మరిన్ని వివరాలకు 96635 17131 నంబర్‌ను ఉదయం 9 నుండి సాయంత్రం 6 వరకు సంప్రదించవచ్చని తెలిపారు.




# స్థానికులకు ఉదయం దర్శనం భాగ్యం కల్పించండి

## -మాజీ సర్పంచ్ మాధవులు

*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*

యాదగిరిగుట్ట దేవస్థాన కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు స్థానికులపై ప్రత్యేక దృష్టితో స్వామివారి దర్శనం ప్రతి మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుంచి 5:30 గంటల వరకు అంతరాలయ దర్శనం కల్పించడం సంతోషమే అయినప్పటికీ స్థానికుల కోరిక మేరకు ఆ సమయాన్ని అదే మంగళవారం ఉదయం కల్పిస్తే స్థానికులు ఉదయాన్నే స్వామివారిని దర్శించుకోవడానికి అనువుగా ఉంటుందని సా నికులపై ప్రత్యేక దృష్టితో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని ప్రతి మంగళవారం ఉదయం స్థానికులకు స్వామి వారి అంతరాయల దర్శనం సమయం మార్పువలసిందిగా స్థానికుల తరుపున మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ పల్లెపాటి మాధవులు కోరారు.






# రాచకాలువ పనులను వెంటనే పూర్తి చేయాలి

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*



మండల పరిధిలోని వడపర్తి కత్వ నుండి భువనగిరి పెద్ద చెరువులోకి ఉన్న రాచకాలువ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ డిమాండ్ చేశారు. నాయకులతో కలిసి సోమవారం రాచకాలువకు వెళ్లి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. కాలువలో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి కాల్వ పనులకు నిధులు విడుదల చేయాలని, రైతులు అంత పంటపొలాలకు వెళ్లడానికి 14 చోట్ల బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా, మండల కార్యదర్శి దయ్యాల నరసింహా, శాఖ కార్యదర్శి మాట ఎల్లయ్య, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# బిక్కేరువాగు నుండి ఇసుక తరలించవద్దు

*గుండాల (ప్రభాతవార్త):*



బిక్కేరు వాగు నుండి ఇసుక రవాణా చేయవద్దంటూ తహసిల్దార్‌కు మండలంలోని వస్తాకొండూర్ గ్రామానికి చెందిన రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాగుపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న రైతులు ఆ ఇసుక తరలింపు ద్వారా రాజకీయ నాయకులు తమ స్వార్థానికి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, సంబంధిత భూగర్భ జల వనరుల, రెవెన్యూ శాఖ అధికారులు ఇసుక తరలింపు ప్రదేశాన్ని సందర్శించి ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మూగల శ్రీనివాస్, సిహెచ్.మల్లేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# యువకులకు క్రికెట్ కిట్లను అందజేసిన యూత్ అధ్యక్షుడు

*తుర్కపల్లి (ప్రభాతవార్త):*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన యువకులకు కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శరీర ఎదుగుదలకు, మానసిక ప్రశాంతతకు ఎంతో ఉపయోగపడతాయని, ఈరోజుల్లో యువకులు సెల్ఫోన్‌లో గేములు ఆడకుండా మైదానంలో క్రికెట్ లాంటి క్రీడలు ఆడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిలువేరు దుర్గయ్య, కోట బిక్షపతి, కోట నాగరాజు, గుంటి గణేష్, గుండెబోయిన రమేష్, కోట భాస్కర్, మల్లెబోయిన కుమార్, గుండెబోయిన భరత్, సిల్వేరు శేఖర్, వల్లపు కిరణ్, దుంబాల నాని, కోట చింటూ, కోట భాను, కోట సాత్విక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు

*తుంగతుర్తి, జూన్ 3 ప్రభాతవార్త:*

పెస్టిసైడ్స్ ఫెర్టిలైజర్స్ యాజమాన్యం నకిలీ విత్తనాలతో రైతులను మోసానికి గురిచేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీను అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ, షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతులకు నకిలీ విత ్తనాలు ఇచ్చినట్లయితే ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు తెలుపుతూ ఎట్టి పరిస్థితుల్లో నకిలి విత్తనాలు అమ్మితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వ్యాపారస్తులు అంకితభావంతో పనిచేస్తూ గుర్తింపు పొందాలని కోరారు. షాప్‌కి వచ్చిన ప్రతీ రైతును మర్యాదపూర్వకంగా మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఏడుకొండల్, వ్యవసాయశ్శాఖ అధికారి బాలకృష్ణ, ఏఈవో



లక్ష్మి ప్రసన్న, పెస్టిసైడ్స్ మండలాధ్యక్షుడు పూసపెల్లి యాదగిరితో పాటు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 6,7 తేదీల్లో తుంగతుర్తిలో జరుగు సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## - సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కోట గోపి

*తుంగతుర్తి, జూన్ 3 ప్రభాతవార్త:*

జూన్ 6,7 తేదీలలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జరుగు సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడం కోసం పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో



ఉంచాలని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు 200మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార క్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, మండల నాయకులు తాటి విజయమ్మ, అంతయ్య, జోగునూరి దేవరాజ్, ముత్తయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# దినసరి రూ.150 కూలీతో కుటుంబాల పోషణ భారం

## -కొలతలతో సంబంధం లేకుండా రూ.300 వేతనం చెల్లించాలి

## -ఏడాదికి 200 పని దినాలు కల్పించాలి

## -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం, గండమళ్ళ రాములు



*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు దినసరి కూలీ రూ.130 నుండి రూ.150 చెల్లిస్తే తమ కుటుంబాలను ఎలా పోషించుకుంటారని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం గండమళ్ళ రాములు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం మాడ్గులపల్లి మండల పరిధిలోని పలుగ్రామాలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను అధ్యయనం చేసి ఉపాధి హామీ చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసి కూలీలకు సరిపడా వేతనాలు అందించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం చట్ట ప్రకారము రూ.300 చెల్లించి, ఉపాధి పని దినాలు సంవత్సరానికి 200 రోజులకు పెంచాలని ప్రభుత్వాన్ని భిక్షం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గుంటోజు వెంకటాచారి, బొంగర్ల వెంకటయ్య, బొల్లెద్దు నాగయ్య, నగిరె కృష్ణయ్య, వంశి కృష్ణ, శ్రీను, వెంకన్న, ఆంజనేయులు, పవన్, బిందు తదితరులు పాల్గొన్నారు.

# రావులపెంటలో 5 నుండి శ్రీ లక్ష్మీతిరుపతమ్మ-గోపయ్య స్వామి జాతర

*వేములపల్లి ప్రభాతవార్త:*

మండలంలో అతి ముఖ్యమైన జాతరలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర ఒకటిగా పేరొందింది. జాతరకు పరిసర మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చి కొంగుబంగారం చేసే అమ్మవారిగా ఈ ప్రాంత ప్రజలచే పిలవబడుతుంది. మూడు రోజుల పాటు జరిగే జాతరను జూన్ 5వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జిన్న నాగిరెడ్డి, అవిరేండ్ల వేణు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ-గోపయ్య స్వామి 14వ కళ్యాణ మహోత్స వనానఇన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ లక్ష్మీతిరుపతమ్మ-గోపయ్య స్వామి కళ్యాణాన్ని కనులారాతిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ- గోపయ్య స్వామి ఆశీస్సులను అందుకోవాలన్నారు. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ-గోపయ్య స్వామి కళ్యాణోత్స వం సందర్భంగా జూన్ 5, 6 తేదీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా



స్థాయి కోలాట పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదవ తేదీన సుప్రభాత సేవ, మంగళ తోరణాలు, విగ్రహాలకు అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు, 6వ తేదీన గణపతి పూజ, లక్ష్మీ గణపతి హోమం, 7వ తేదీన అమ్మవారి బోనాలు, కళ్యాణం నిర్వహించిన అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశామన్నారు. దూర ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు మిర్యాలగూడ, సూర్యాపేట నుండి వయా భీమారం మీదగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉన్నట్లు తెలిపారు.




# ప్రైవేట్ పాఠశాలు పాఠ్యపుస్తకాలు అమ్మితే చర్యలు

## ఎంఈవో బాలు నాయక్

*పెద్దవూర, జూన్ 3 ప్రభాతవార్త:*

మండలంలోని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో చేర్పించేటప్పుడు పాఠశాలకు అనుమతి ఉందా లేదా చూసుకుని జాయిన్ చేయించాలని ఎంఈవో బాలునాయక్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఒక ప్రకనటలో తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టెక్స్ట్ బుక్స్, నోటు బుక్స్, బెల్ట్, యునిఫాం అమ్మితే పాఠశాలపై చర్యలు తీసుకోబడుతాయి. ప్రతి పాఠశాలలో నోటీసు బోర్డుపై ప్రతి తరగతి వారిగా పీజు వివరములు, పాఠశాల గుర్తింపు వివరములు, బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికేట్లను విధిగా ఉంచాలని, నిబంధనలు పాటించని పాఠశాలలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు.

# పేదలను ఆదుకోవడమే తన లక్ష్యం

## నివేదిత రెడ్డి

*పెద్దవూర, జూన్ 3 ప్రభాతవార్త:*



పేదలను ఆదుకోవడమే తన లక్ష్యమని బీజేపీ నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పెద్దవూర మండల ఉట్లపల్లి గ్రామానికి చెందిన బెజవాడ చిన్నకాశయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కంకణాల నివేదితరెడ్డి ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియల అనంతరం వచ్చిన బంధువులకు, గ్రామస్తులకు భోజనాలు పంపించడం జరిగింది.

# శ్రీరామలింగేశ్వస్వామి వారి ఆలయంలో అన్నదానం

*మోత్కూర్,ప్రభాతవార్త:*



శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం జవ్వాజి లక్ష్మయ్య సుగుణమ్మ దంపతుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు, పట్టూరి అంజయ్య, సజ్జనం మనోహర్, మర్రి ఆనందం, పట్టూరి శివ, మర్రి ఆనందం, బద్దిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెరపడనున్న ఉత్కంఠ












మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. కౌంటింగ్‌కు సంబంధించి సిబ్బందిని నియమించి మూడు రోజుల పాటు శిక్షణ కూడా ఇచ్చారు. నియోజకవర్గాలలో ఉన్న పోలింగ్ బూత్‌ల ప్రకారం రౌండ్ల లెక్కింపు జరగనుంది. ఆయా పార్టీల అభ్యర్థుల తరుపున ఏజెంట్లను కౌంటింగ్ హాల్లో ఉండేందుకు పాసులు కూడా జారీ చేశారు. నల్గొండ లోక్‌సభ పరిధిలోని ఓట్ల కౌంటింగ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో జరగగా, ఒక్కో రౌండ్‌లో 14 టేబుల్స్‌పై ఓట్ల లెక్కింపు జరుగుతుంది. పూర్తిగా 24 రౌండ్లలో లెక్కింపు ముగియనుంది. ప్రతి టేబుల్ వద్ద పార్టీలకు చెందిన ఒక ఏజెంట్‌ను నియమించుకునేలా అధికారులు అనుమతులు ఇచ్చారు. ఉదయం 7 ంటలకు రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో స్ట్రాంగ్ రూములను తెరుస్తారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు పూర్తయిన తరువాత శాసనసభ నియోజకవర్గాలలోని పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించి వీవీ ప్యాట్ల స్లిప్పులను లెక్కిస్తారు. వివి ప్యాట్ల ఓట్లు, ఈవీఎంలలో ఓట్లు ఎవరికి వేశారు అనేది సరిపోల్చుతారు. ఆయా పార్టీల ఏజెంట్ల ముందర ఈ ప్రక్రియ నిర్వహిస్తారు. మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లు, సూపర్‌వైజర్‌లు ఉన్నారు. భోజనం, టెంట్లు, మంచినీటి సౌకర్యాన్ని కల్పించేందుకు మరికొంతమంది సిబ్బందిని నియమించారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని కోదాడ సెగ్మెంట్‌లో 296 పోలింగ్ కేంద్రాలు ఉండగా 22 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి కానుంది. దేవరకొండ నియోజకవర్గంలో 324 పోలింగ్ బూతులు ఉండగా 24 గౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది. మిర్యాలగూడ నియోజకవర్గంలో 264 కేంద్రాలు ఉండగా 19 రౌండ్లలో, నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 306 పోలింగ్ కేంద్రాలు ఉండగా 22 రౌండ్లు, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 306 పోలింగ్ కేంద్రాలు ఉండగా 22 రౌండ్లలో, సూర్యాపేటలో 271 పోలింగ్ కేంద్రాలు ఉండగా 22 రౌండ్లలో, నల్గొండలో 288 పోలింగ్ స్టేషన్‌లు ఉండగా 21 రౌండ్లలో కౌటింగ్ పూర్తి కానుంది. కౌంటింగ్‌కు సంబంధించి లెక్కలను సక్రమంగా నమోదు చేసేలా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. ఈ నియోజకవర్గంకు సంబంధించిన కౌంటింగ్ ఆరోర ఇంజనీరింగ్ కళాశాలలో జరనుండగా, జనగాం సెగ్మెంట్‌లో 278 పోలింగ్ కేంద్రాల్లో 20 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి కానుంది. ఆలేరు సెగ్మెంట్‌లో 309 పోలింగ్ కేంద్రాల్లో 23 రౌండ్లు, తుంగతుర్తి సెగ్మెంట్‌లో 326 పోలింగ్ కేంద్రాల్లో 23 రౌండ్లు, నకిరేకల్ సెగ్మెంట్‌లో 311 పోలింగ్ కేంద్రాల్లో 23 రౌండ్లు, భువనగిరి సెగ్మెంట్‌లో 257 పోలింగ్ కేంద్రాల్లో 19 రౌండ్లు, మునుగోడు సెగ్మెంట్‌లో 317 పోలింగ్ కేంద్రాల్లో 18 రౌండ్లు, ఇబ్రహీంపట్నం సెగ్మెంట్‌లో 343 పోలింగ్ కేంద్రాల్లో 18 రౌండ్లులో కౌంటింగ్ పూర్తి కానుంది. ఒక్కొక్క టేబుల్‌కు కౌంటింగ్ సూపర్‌వైజర్, మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు ప్రత్యేక హాల్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి స్ట్రాంగ్ రూమ్ వద్ద సీఆర్‌పీఎఫ్ భద్రతా సిబ్బంతో పాటు స్టేట్ సాయుధ సిబ్బంది, ఎన్ఆర్ ఫోర్స్, సివిల్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అదికారులు ఏర్పాటు సిద్ధం చేసి సాయంత్రం 4 గంటల లోపు పూర్తి స్థాయి ఫలితాలను ప్రకటించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## విత్తనాల కృత్రిమ కొరత సృటిస్తే చర్యలు : కలెక్టర్ వెంకట్రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** నకిలీ విత్తనాలు అమ్మిన, కృత్రిమ కొరత సృష్టించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలిసి కలెక్టర్ వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మండల స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ టీం విత్తన డీలర్ల షాపులను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో రైతులకు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులలో కూడా రెవెన్యూ, పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో టీం ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు తప్పనిసరిగా మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ టీమ్స్, మండల విత్తన డీలర్ల షాపులను తనిఖీ చేయాలని, రోజువారి రైతులకు విక్రయించే రిజిస్టర్లను పరిశీలించాలని, రైతులకు విత్తనాలు విక్రయించేటప్పుడు రసీదు ఇస్తున్నారా లేదా అని అంశాన్ని పరిశీలించాలని మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ టీమ్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఒకే రకమైన విత్తనాలు కావాలని డిమాండ్ లేదని, కావున విత్తన డీలర్లు కృత్రిమ కొరత సృష్టించకూడదని, నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని అందరి అధికారులకు కలెక్టర్ సూచించారు. చెక్ పోస్టుల దగ్గర కల్తీ విత్తనాల సరఫరాపై నిఘా ఉంచి కల్తీ విత్తనాలు జిల్లాలోకి ప్రవేశించకుండా అందరి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెబ్ ఎక్స్ సమావేశంలో సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ.. గత సీజన్‌లో నకిలీ విత్తనాలు అమ్మిన వారిని కూడా ఎంక్వయిరీ చేస్తూ నిగా పెట్టాలని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై నిగా పెట్టాలని టాస్క్ ఫోర్స్ ఆదేశించారు. స్టేట్ చెక్ పోస్టులు డిస్టిక్ బోర్డర్ చెక్పోస్టుల వద్ద నిగా పటిష్టం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శాసన మండలి ఉప ఎన్నిక కౌంటింగ్‌లో షిఫ్ట్‌ల వారీగా విధులు

### గంట ముందే కౌంటింగ్ సిబ్బంది రిపోర్ట్ చేయలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి :** సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్లో వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసనమండలి ఉప ఎన్నిక లెక్కింపు ప్రక్రియపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కౌంటింగ్ ప్రక్రియలో ఎవరెవరి విధులు ఎలా ఉన్నాయి, వాటిని ప్రాసెస్ ప్రకారం ఎలా చేయాలనే దానిపైన శిక్షణ జరిగింది. ప్రాధమిక కౌంటింగ్ మొదలు నుండి ఎలిమినేషన్ ప్రక్రియ ద్వారా ఫలితం వెలువడేంత వరకు చేయాల్సినవి, చేయకూడని పనులకు సంబంధించి విపులంగా వివరంగా శిక్షణ ఇచ్చారు. శిక్షణ సందర్భంగా కౌంటింగ్ సిబ్బంది ఎంత వేగంగా జాగ్రత్తగా పనిచేస్తే అంత వేగంగా పలితాలు వస్తాయని అన్నారు. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన, కౌంటింగ్ సిబ్బందికి షిఫ్ట్‌ల వారీగా విధులను కేటాయించామని, ప్రతి ఒక్కరూ గంటల ముందుగానే రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనడానికి వచ్చేవారు సెల్ఫోన్లు తీసుకురావద్దని, బయటి నుండి ఎటువంటి వస్తువులు తీసుకురావద్దని, ఎటువంటి డ్రింక్స్ కూడా తీసుకురావద్దని తెలిపారు. కౌంటింగ్ నిర్వహించే సందర్భంలో ఒకరినొకరు గౌరవించుకొని కలిసిమెలిసి పనిచేయాలన్నారు. ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కావడంతో ఫలితం రావడానికి సమయం పడుతున్నందున మొదటి రౌండ్ నుండి చివరి రౌండు వరకు అప్రమత్తతతో సహనంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజన్, డిఆర్‌డిఎ పిడి నాగిరెడ్డి, శిక్షణా కార్యక్రమాల నోడల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్ ట్రైనర్ బాలు పాల్గొన్నారు.

## సౌమ్య మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లికి చెందిన గుడ్ల సౌమ్య అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సౌమ్య మృతి దేహానికి సోమవారం ఉదయం ప్రభుత్వ విఫ్, బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. మే 27వ తేదీన సౌమ్య మృతి చెందగా అమెరికా నుండి సౌమ్య మృతదేహాన్ని ఇండియాకు తీసుకురావడం కోసం ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య కృషి చేశారు. కాగా సౌమ్య మృతదేహం ఆదివారం రాత్రి యాదగిరిపల్లికి చేరుకుంది. సౌమ్య మృతదేహానికి బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

